teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 333 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 17 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## ఒకేసారి లోక్ సభ ఎన్నికలు ఐపీఎల్..

లీగ్ పాలక మండలి కీలక నిర్ణయం

.. వివరాలు 2లో

# మోగిన ఎన్నికల నగారా




### సార్వత్రిక ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ విడుదల


- ఏడు విడుతల్లో జరగనున్న ఎన్నికలు
- లోక్ సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు
- సార్వత్రిక ఎన్నికల కోసం 55 లక్షల ఈవీఎంలను సిద్ధం
- ఎన్నికల షెడ్యూల్ వివరాలను ప్రకటించిన సీఈసీ రాజీవ్ కుమార్



**సార్వత్రి ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ శనివారం షెడ్యూల్ విడుదల చేసింది. లోక్ సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహిస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. అతి పెద్ద ప్రజాసామ్య దేశంలో సార్వత్రిక ఎన్నికలకు నగరా మోగింది.**

న్యూ ఢిల్లీ, మార్చి 16 (తీన్మార్ న్యూస్): లోక్ సభ ఎన్నికల 2024 కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ శనివారం షెడ్యూల్ విడుదల చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ సాయంత్రం 3 గంటలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. లోక్ సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కూడా షెడ్యూల్ విడుదల చేస్తున్నట్లు రాజీవ్ కుమార్ ప్రకటించారు. ఈ ప్రజాస్వామ్య పండుగలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సార్వత్రిక ఎన్నికల కోసం 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్టు

మిగతా 2 లో



## నేటితో కాంగ్రెస్ "ప్రజాపాలనకు" వంద రోజులు పూర్తి

- అధికారం చేపట్టిన 24 గంటల్లోనే తొలి హామీ అమలు చేశాం
- వంద రోజులు హామీలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందాం



హైదరాబాద్, మార్చి 16 (తీన్మార్ న్యూస్): మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లామని ప్రస్తుతం తాము ప్రజల్లోనే ఉ న్నామని శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనకు ఆదివారంతో వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి సీఎం మీడియాతో మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో వంద సంవత్సరాలకు

మిగతా 2 లో

## ఢిల్లీ మద్యం కేసుకు రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధం

- కవితను ఈడీ అధికారులు అరెస్టు చేస్తే తెలంగాణలో ధర్నాలెందుకు
- ఢిల్లీలోని ఈడీ కార్యాలయం ముందు చేసుకోండి
- నిరసనకారులను ప్రశ్నించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



.. వివరాలు 2లో

## మనీలాండరింగ్ కేసులో కవిత పాత్ర ఉంది

- తమ వద్ద ఆధారాలున్నాయని అవెన్యూ కోర్టుకు తెలిపిన ఈడీ
- ఎమ్మెల్సీ కవితను 7రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించిన కోర్టు
- కవిత భర్త అనిల్‌కు ఈడీ నోటీసులు జారీ
- విచారణకు హాజరు కావాలని సమన్లు



2

## డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ బీఎస్పీకి రాజీనామా

- బీఎస్పీ-బీఆర్ఎస్ మధ్య పొత్తు విఫలం
- కేసీఆర్‌తో ఆర్ఎస్పీ భేటీ
- భవిష్యత్ కార్యాచరణను త్వరలో వెల్లడిస్తానని ప్రకటన



2




### పదో తరగతి పరీక్షల నిర్వహణకు

# సర్వం సిద్ధం

### పరీక్షలు రాసే విద్యార్థులకు "తీన్మార్ న్యూస్" ప్రత్యేక సూచనలు

**రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షలకు 11,469 పాఠశాలలకు చెందిన 5,08,385 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందులో బాలురు 2,57,952 మంది. బాలికలు 2,50,433 మంది ఉ న్నారు.**

హైదరాబాద్, మార్చి 16 (తీన్మార్ న్యూస్): అధికారులు మొత్తం 2,676 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. అధికారులు పరీక్షలు రాసే విద్యార్థులకు ఇప్పటికే హాల్‌టికెట్లు, ప్రింటెడ్ నామినల్

మిగతా 2 లో

## నిలిచిపోయిన ధరణి స్పెషల్ డ్రైవ్

- ఎన్నికల కోడ్‌తో నిలిపివేస్తూ ప్రభుత్వం నిర్ణయం
- ఈ మేరకు మెమో జారీ చేసిన ప్రభుత్వం

తీన్మార్ బ్యూరో, మార్చి 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణతోపాటూ దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అందువల్ల తెలంగాణలో ధరణి స్పెషల్ డ్రైవ్‌ని నిలిపివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి మెమో కూడా జారీ చేసింది. ఈ మెమో ద్వారా ప్రభుత్వం ధరణి దరఖాస్తులను ఆపివేయడానికి

మిగతా 2 లో




## వరంగల్లో బీఆర్ఎస్ పార్టీకి షాక్

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్



.. వివరాలు 2లో

# నేటితో కాంగ్రెస్ "ప్రజాపాలనకు" వంద రోజులు పూర్తి

మొదటి పేజీ తరువాయి

సరిపడా కేసీఆర్ ప్రభుత్వం విధ్వంసం చేసింది. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి దింపింది. గతంలో సీఎం దర్శనమే భాగ్యం అన్నట్లు ఉండేది. మా వంద రోజుల పాలన సంపూర్ణ సంతృప్తినిచ్చింది. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే తొలి హామీ అమలు చేశాం. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల పథకాన్ని ప్రారంభించాం. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించాం. గత భారాస ప్రభుత్వం టీఎస్‌పీఎస్‌సీని అవినీతికి అడ్డాగా మార్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రక్షాళన చేపట్టాం. ఉచిత విద్యుత్ హామీ అమలులో భాగంగా 38 లక్షల జీరో బిల్లులు అందజేశాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు లక్ష్యంగా పనిచేశాం. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించి ఆదాయాన్ని స్థిరీకరించాం అని అన్నారు.

# ఢిల్లీ మద్యం కేసుకు రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధం

హైదరాబాద్, మార్చి 16 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ మద్యం కేసుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని తెలిపారు. ఇందుకు నిరసనగా ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎందుకన్నారు. గతంలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసనలు తెలిపితే అడ్డుకున్నారని గుర్తు చేశారు. ఆనాడు ధర్నాలు అడ్డుకున్న వారే నేడు చేయడం విడ్డూరం. ఏపీ అంశాలపై హైదరాబాద్‌లో నిరసనలు ఎందుకన్నారు. కానీ ఇప్పుడు కవితను ఈడీ అరెస్టు చేస్తే రాష్ట్రంలో ఆందోళనలు ఎందుకు చేస్తున్నారు. దిల్లీలోని ఈడీ కార్యాలయం ముందు చేసుకోండి. అమాయక కార్యకర్తలను రోడ్లపైకి తెస్తున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు

# ఓటర్ల కోసం "నో యువర్ క్యాండిడేట్ యాప్" రూపొందించిన ఈసీ

**అందుబాటులో రాజకీయ పార్టీ అభ్యర్థుల సవివరమైన సమాచారం**

**క్లీన్ ఎలక్షన్స్ నిర్వహణే మా లక్ష్యం : చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అరుణ్ గోయల్**




న్యూ ఢిల్లీ, మార్చి 16? తీన్మార్ న్యూస్): ఓటర్ల కోసం ఎన్నికల కమిషన్ కొత్త యాప్ ను రూపొందించింది. దీని ద్వారా ప్రతి అభ్యర్థి వివరాలు, అభ్యర్థికి సంబంధించిన మొత్తం సమాచారాన్ని ఈ నో యువర్ క్యాండిడేట్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ యాప్ ద్వారా ఏ రాజకీయ పార్టీ అభ్యర్థులకు సంబంధించిన సవివరమైన సమాచారం అందుబాటులో ఉంటుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఈసారి క్లీన్ ఎలక్షన్స్ నిర్వహిస్తామని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అరుణ్ గోయల్ హామీ ఇచ్చారు. అయితే శనివారం నాడు లోక్‌సభ ఎలెక్షన్స్ దే 2024ని ప్రకటిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమీషనర్ మాట్లాడుతూ, ఇక నుండి దేశంలోని ఎన్నికలలో పాల్గొనే ప్రతి అభ్యర్థి గురించి సవివరమైన సమాచారం ఇవ్వబడుతుంది. అందుకోసం కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టనున్నారు. అభ్యర్థికి సంబంధించిన మొత్తం సమాచారాన్ని ఈ 'నో యువర్ క్యాండిడేట్' యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ యాప్ ద్వారా ఏ రాజకీయ పార్టీ అభ్యర్థులకు సంబంధించిన సవివరమైన సమాచారం అందుబాటులో ఉంటుందని ఎన్నికల సంఘం తెలిపింది. అలాగే దీనిని భారత ఎన్నికల సంఘం రూపొందించిందని కూడా ఎన్నికల సంఘం తెలిపింది. ప్రజలకి వారి అభ్యర్థుల గురించి సవివరమైన సమాచారం అందించబడుతుంది. అభ్యర్థుల గత నేర చరిత్రకు సంబంధించిన సమాచారం, అభ్యర్థుల ఆస్తుల వంటి సమాచారం అందుబాటులో ఉంటుంది. అభ్యర్థిపై నమోదైన ఏదైనా క్రిమినల్ కేసు వివరాలు, ఆ కేసు స్టేటస్ అలాగే నేర స్వభావం ఉంటాయి. %ఖ్జ% యాప్ ప్రజలకి ఎవరికి ఓటు వేయాలో తెలియజేసే నిర్ణయం తీసుకోవడానికి ఒక ముఖ్యమైన టెక్నాలజీ అని కూడా ఎన్నికల సంఘం పేర్కొంది.

# నిలిచిపోయిన ధరణి స్పెషల్ డ్రైవ్

మొదటి పేజీ తరువాయి

సంబంధించి, జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక గైడ్‌లైన్స్ జారీ చేసింది. ప్రత్యేక డ్రైవ్‌ని ఆపేసింది. నెక్స్ట్ ఉత్తర్వులు వచ్చేవరకూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని తెలిపింది. మరింత వివరంగా చూస్తే, శనివారం కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ రిలీజ్ చెయ్యడంతో ఎన్నికల కోడ్ శనివారం అమల్లోకి వచ్చింది. ఎన్నికలు పూర్తై, ఫలితాలు వచ్చేవరకూ ఈ కోడ్ అమల్లో ఉంటుంది. అందువల్ల ఇలాంటి సమయంలో ప్రభుత్వాలు కొన్ని పథకాల, కార్యకలాపాల విషయంలో ఎన్నికల కోడ్‌ని దృష్టిలో పెట్టుకొని, తగిన నిర్ణయాలు తీసుకుంటాయి. ఆ విధంగా తెలంగాణ ప్రభుత్వం ధరణి డ్రైవ్‌ని నిలిపివేసింది.

**తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం**

తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు మే 13న నాలుగో దశ పోలింగ్‌లో భాగంగా జరుగుతాయి. ఐతే తెలంగాణ ప్రభుత్వం మార్చి 17 వరకూ ధరణి డ్రైవ్‌ని కొనసాగించాలని మొదట అనుకుంది. కానీ ఇప్పుడు ఎన్నికల కోడ్ కారణంగా దాన్ని నిలిపివేసింది. అందువల్ల ఆదివారం నుండి ధరణి డ్రైవ్ ఉండదు. ధరణి స్పెషల్ డ్రైవ్ లేనప్పటికీ ధరణి సమస్యలకు సంబంధించి రెగ్యులర్‌గా జరిగే కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం తెలిపింది.

# డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ బీఎస్పీకి రాజీనామా



హైదరాబాద్, మార్చి 16 (తీన్మార్ న్యూస్): బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. కేసీఆర్ నివాసంలో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఎస్పీ, బీఆర్ఎస్ మధ్య పొత్తులు పూర్తిగా విఫలం కావడంతో ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. బీఎస్పీ,ఈ బీఆర్ఎస్ పొత్తు భగ్నం చేయాలని బీజేపీ విశ్వ ప్రయత్నం చేసిందని విమర్శించారు అన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టు కూడా అందులో భాగమేనని తెలిపారు. బీజేపీ కుట్రలకు బయపడి తాను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేనని, తన రాజకీయ ప్రస్థానాన్ని ఆపలేనని ప్రకటించారు. చివరి వరకు బహుజన వాదాన్ని తన గుండెల్లో పదిలంగా దాచుకుంటాటని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇన్నాళ్లు పార్టీలో సహకరించిన పార్టీ అధినేత్రి కుమారి మాయావతి ధన్యవాదాలు తెలిపిన ఆయన త్వరలోనే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని వెల్లడించారు.

# పదో తరగతి పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం




మొదటి పేజీ తరువాయి

రోల్స్‌ను పంపిణీ చేశారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద ఈ హాల్‌టికెట్లను పొందే వీలు కల్పించారు. అంతే కాకుండా బీఎస్ఈ.తెలంగాణ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా కూడా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం ఉంది. కాగా పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 8.30 గంటలకల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని పరీక్షల విభాగం స్పష్టం చేసింది. 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని, మరో ఐదు నిమిషాల వరకు విద్యార్థులను అనుమతిస్తామని తెలిపింది. ఆ తర్వాత అనుమతించబోరని తెలిపింది.

**పరీక్షలు రాసే విద్యార్థులకు "తీన్మార్ న్యూస్" ప్రత్యేక సూచనలు**

- ప్రశ్నపత్రం ఇచ్చిన తర్వాత ప్రశ్నల్ని పూర్తిగా చదవండి. అడిగిన ప్రశ్నకు సమాధానం ఎంత వరకు రాయాలో నిర్ణయించుకోండి.
- ప్రశ్నకు సమాధానం రాసేముందు ప్రశ్న నంబర్ ను తప్పక రాయాలి.
- ప్రశ్నపత్రం చదివాకా మొదట సులభంగా ఉన్న ప్రశ్నలకు జవాబులు రాయాలి.
- జవాబులు రాసేటప్పుడు పెద్దగా వ్యాసంలా (వ్యాసంలా రాయడం వల్ల దిద్దేవారికి అసహనం కలగడమే కాకుండా మీ పరీక్ష సమయం వృధా అయ్యే అవకాశం లేకపోలేదు) కాకుండా పాయింట్ల రూపంలో మరియు సైడ్ హెడ్డింగ్‌లను రూపంలో రాస్తే ప్రయోజనం.
- జవాబుకు.. జవాబుకు మధ్య 2 లైన్లు అలాగే పేరాకు.. పేరాకు మధ్య 1 లైను ఎం రాయకుండా వదిలేయడం మంచిది.
- సాధ్యమైనంతగా జవాబులు రాయడంలో అక్షర దోషాలు లేకుండా జాగ్రత్త పడండి.
- స్కోర్ పెంచే పార్ట్ బి (బిట్ పేపర్) లో ముఖ్యంగా కొట్టివేతలు, దిద్దడం చేయకుండా జాగ్రత్త వహించండి.
- ఏ సమాధానం రాసేప్పుడైనా ఒత్తిడికి గురికాకండి.
- ఒక పూర్తి విద్యా సంవత్సరంలో నేర్చుకుందే రాయబోతున్నామని గుర్తుంచుకోండి.
- పరీక్ష హాలులో నిశ్శబ్దాన్ని పాటిస్తూ.. అలాగే ఇతరులతో మాట్లాడకుండా ఏకాగ్రత్తతో ఉండండి.
- పరీక్షకు వెళ్లే ముందు ఒక్కసారి మీకు ఉండవల్సిన హాల్ టికెట్, పెన్నులు, పెన్సిల్లు ఇతర పరికరాలు విధిగా చెక్ చేయనుకోండి.

# మోగిన ఎన్నికల నగారా

**GENERAL ELECTIONS - 2024**
**POLL DAYS & CORRESPONDING SCHEDULE (LOK SABHA)**

| Sl. No. | Poll Event | Poll Day: Phase - 1, Schedule-1, 1A | 1B (Only Bihar) | Phase - 2, Schedule-2, 2A | 2B (Only J&K) | Phase - 3, Schedule-3 | Phase - 4, Schedule-4 | Phase - 5, Schedule-5 | Phase - 6, Schedule-6 | Phase - 7, Schedule-7 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Announcement & Issue of Press Note | 16 Mar 2024 (Saturday) | 16 Mar 2024 (Saturday) | 16 Mar 2024 (Saturday) | 16 Mar 2024 (Saturday) | 16 Mar 2024 (Saturday) | 16 Mar 2024 (Saturday) | 16 Mar 2024 (Saturday) | 16 Mar 2024 (Saturday) | 16 Mar 2024 (Saturday) |
| 2 | Issue of Notification | 20 Mar 2024 (Wednesday) | 20 Mar 2024 (Wednesday) | 28 Mar 2024 (Thursday) | 28 Mar 2024 (Thursday) | 12 Apr 2024 (Friday) | 18 Apr 2024 (Thursday) | 26 Apr 2024 (Friday) | 29 Apr 2024 (Monday) | 07 May 2024 (Tuesday) |
| 3 | Last Date for filing of Nominations | 27 Mar 2024 (Wednesday) | 28 Mar 2024 (Thursday) | 04 Apr 2024 (Thursday) | 04 Apr 2024 (Thursday) | 19 Apr 2024 (Friday) | 25 Apr 2024 (Thursday) | 03 May 2024 (Friday) | 06 May 2024 (Monday) | 14 May 2024 (Tuesday) |
| 4 | Scrutiny of Nominations | 28 Mar 2024 (Thursday) | 30 Mar 2024 (Saturday) | 05 Apr 2024 (Friday) | 06 Apr 2024 (Saturday) | 20 Apr 2024 (Saturday) | 26 Apr 2024 (Friday) | 04 May 2024 (Saturday) | 07 May 2024 (Tuesday) | 15 May 2024 (Wednesday) |
| 5 | Last date for withdrawal of Candidature | 30 Mar 2024 (Saturday) | 02 Apr 2024 (Tuesday) | 08 Apr 2024 (Monday) | 08 Apr 2024 (Monday) | 22 Apr 2024 (Monday) | 29 Apr 2024 (Monday) | 06 May 2024 (Monday) | 09 May 2024 (Thursday) | 17 May 2024 (Friday) |
| 6 | Date of Poll | 19 Apr 2024 (Friday) | | 26 Apr 2024 (Friday) | | 07 May 2024 (Tuesday) | 13 May 2024 (Monday) | 20 May 2024 (Monday) | 25 May 2024 (Saturday) | 01 June 2024 (Saturday) |
| 7 | Date of Counting of Votes | 04 June 2024 (Tuesday) | | 04 June 2024 (Tuesday) | | 04 June 2024 (Tuesday) | 04 June 2024 (Tuesday) | 04 June 2024 (Tuesday) | 04 June 2024 (Tuesday) | 04 June 2024 (Tuesday) |
| 8 | Date before which the election shall be Completed | 06 June 2024 (Thursday) | | 06 June 2024 (Thursday) | | 06 June 2024 (Thursday) | 06 June 2024 (Thursday) | 06 June 2024 (Thursday) | 06 June 2024 (Thursday) | 06 June 2024 (Thursday) |
| | Number of PCs | 102 | | 89 | | 94 | 96 | 49 | 57 | 57 |
| | No. of States/UTs in each Schedule | 21 | | 13 | | 12 | 10 | 8 | 7 | 8 |

మొదటి పేజీ తరువాయి

ఆయన వెల్లడించారు. అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ఉంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి దేశంలో 97 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1.08 కోట్ల మంది కొత్త ఓటర్లను ఉన్నారని అన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండేవారి జాబితా కూడా తమ వద్ద ఉందని చెప్పారు. ఏప్రిల్ 1 తరువాత వారిక ఓటు హక్కు ఇస్తామని తెలిపారు. కాశ్మీర్ కు కూడా ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని రాజీవ్ కుమార్ అన్నారు. ప్రతీ ఎన్నికలు తమకు పాఠాన్ని నేర్పుతున్నాయని తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో కోటి 50 లక్షల మంది సిబ్బంది పని చేస్తారని అన్నారు. దేశంలో 10.5 లక్షల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని అన్నారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ లో టాయిలెట్ సౌకర్యంతో పాటు మంచినీళ్లను అందుబాటులో ఉంచుతామని అన్నారు. ప్రతీ స్టేషన్ లో వీల్ చైర్ కూడా అందుబాటులో ఉంచుతామని అన్నారు.

**ఏడు విడతల్లో ఉండనున్న ఎన్నికలు వాటి వివరాలు**

**మొదటి విడత:**

మార్చి 20, 2024న నోటిఫికేషన్, నామినేషన్ల గడువు మార్చి 27, 28 స్క్రూటినీ 28, 30 తేదీల్లో ఉంటుంది. నామినేషన్ల ఉపసంహారణ చివరితేదీ మార్చి 30, 02 ఏప్రిల్ 19న పోలింగ్.

**రెండవ విడత:**

మార్చి 28, 2014 నోటిఫికేషన్, నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఏప్రిలో 4, నామినేషన్లు స్రూటినీ ఏప్రిల్ 05 (జమ్మూ కాశ్మీర్ లో ఏప్రిల్ 06) నామినేషన్ల ఉపసంహారణ ఏప్రిల్ 08, ఎన్నికలు ఏప్రిల్ 26న ఈ దశలో 21 రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి.

**మూడవ విడత:**

ఏప్రిల్ 12న నోటిఫికేషన్, నామినేషన్ల గడువు ఏప్రిల్ 19, నామినేషన్ల స్క్రూటినీ ఏప్రిల్ 20, నామినేషన్ల ఉపసంహారణ చివరితేదీ ఏప్రిల్ 22, మే 7న పోలింగ్. 12 రాష్ట్రాలో ఎన్నికలు రాజస్థాన్, తమిళనాడు, కేరళ, గుజరాత్, నార్త్ ఈస్ట్ రాష్ట్రాల్లో.

**నాలుగో విడత:**

ఏప్రిల్ 18న నోటిఫికేషన్, నామినేషన్ల గడువు ఏప్రిల్ 25, నామినేషన్ల స్క్రూటినీ ఏప్రిల్ 26, నామినేషన్ల ఉపసంహారణ చివరితేదీ ఏప్రిల్ 29, మే 13న పోలింగ్. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్లో ఎన్నికల ఈ ఫేజ్ లోనే.

**ఐదవ విడత:**

ఏప్రిల్ 26న నోటిఫికేషన్, నామినేషన్ల గడువు మే 03, నామినేషన్ల స్క్రూటినీ మే 04, నామినేషన్ల ఉపసంహారణ చివరితేదీ మే 06, మే 20న పోలింగ్.

**ఆరో విడత:**

ఏప్రిల్ 29న నోటిఫికేషన్, నామినేషన్ల గడువు మే 06, నామినేషన్ల స్క్రూటినీ మే 07, నామినేషన్ల ఉపసంహారణ చివరితేదీ మే 09, మే 25న పోలింగ్.

**ఏడో విడత:**

మే 07న నోటిఫికేషన్, నామినేషన్ల గడువు మే 14, నామినేషన్ల స్క్రూటినీ మే 15, నామినేషన్ల ఉపసంహారణ చివరితేదీ మే 17, జూన్ 1న పోలింగ్.

కాగా అన్ని లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల కౌటింగ్ మరియు రిజల్ట్ జూన్ 4న ఉండనుంది.

## ఒకేసారి లోక్ సభ ఎన్నికలు ఐపీఎల్ రావడంతో లీగ్ పాలక మండలి కీలక నిర్ణయం

న్యూ ఢిల్లీ, మార్చి 16 (తీన్మార్ న్యూస్): ఐపీఎల్ 2024 రెండవ దశను విదేశాల్లో నిర్వహించడంపై లీగ్ పాలక మండలి యోచిస్తోందని, యూఏఈకి తరలించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. దేశీయంగా లోక్ సభ ఎన్నికల హడావుడి ఉంటుంది కాబట్టి విదేశాల్లో నిర్వహించడం ఉత్తమమని భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు పలువురు బీసీసీఐ అధికారులు ఇప్పటికే యూఈఏ వెళ్లారని కథనాలు పేర్కొంటున్నాయి. అయితే ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. కేంద్రం ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడంతో త్వరలోనే ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కొన్ని ఫ్రాంచైజీలు ముందు జాగ్రత్తగా ఆటగాళ్ల పాస్పోర్టను సేకరించాయని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అయితే లీగ్ భారత్లోనే జరుగుతుందని బీసీసీఐ ఉన్నతస్థాయి వర్గాలు చెబుతున్నట్టుగా తెలుస్తోంది. చివరి నిమిషంలో అనివార్యంగా ఏమైనా జరిగితే తప్ప విదేశాలకు తరలివెళ్లే అవకాశం లేదని, ముందు జాగ్రత్త చర్యగా మాత్రమే పాస్పోర్టులను సేకరిస్తున్నట్టుగా ఆయా వర్గాలు చెబుతున్నట్టుగా కథనాలు పేర్కొంటున్నాయి. కాగా చెన్నై వేదికగా మార్చి 22న చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ బెంగళూరు ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్తో ఐపీఎల్ 2024 ఎడిషన్ షురూ కానుంది. అయితే ప్రస్తుతానికి మొదటి విడత షెడ్యూల్ను మాత్రమే ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ను బట్టి రెండవ దశ షెడ్యూల్ను రూపొందించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. కాగా మొదటిసారి 2014లో దుబాయ్ వేదికగా ఐపీఎల్ టోర్నీ జరిగింది. దేశంలో లోక్సభ ఎన్నికలకారణంగా అక్కడ నిర్వహించారు. ఇక కొవిడ్ కారణంగా 2020, 2021లో కూడా అక్కడే లీగ్ను నిర్వహించారు. దుబాయ్, అబుదాబి, షార్జా వేదికలుగా ఈ మ్యాచ్లను నిర్వహించారు.

## మనీలాండరింగ్ కేసులో కవిత పాత్ర ఉంది

తెలంగాణ బ్యూరో, మార్చి 16 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఏడు రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగిస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈడీ అధికారులు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు శుక్రవారం అరెస్ట్ వారెంట్ ఇచ్చి అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం గత రాత్రి ఢిల్లీకి తీసుకెళ్లారు. ఆమెను శనివారం కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో వాదనలు ము-గిశాక కవితను కస్టడీకి ఇవ్వాలని కోర్టు అడిగింది. తదుపరి విచారణ మార్చి 23 వాయిదా పడింది. కేసులో రెండు గంటల పాటు వాదనలుసాగాయి. లిక్కర్ పాలసీ మనీలాండరింగ్ కేసులో కవిత పాత్ర ఉందని ఈడీ చెప్పింది. తమ వద్ద ఆధారాలున్నాయని ఈడీ తెలిపింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్ కు ఈడీ నోటీసులు జారీ చేసింది. అనీల్ తో పాటు మరో ముగ్గురికి నోటీసులు జారీ చేసింది. సోమవారం విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది ఈడీ.

# వరంగల్లో బీఆర్ఎస్ పార్టీకి షాక్



తెలంగాణ బ్యూరో, మార్చి 16 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికలకు ముందే తెలంగాణ కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ వేగవంతం చేసింది. విపక్ష పార్టీల్లో అసంతృప్తులను తిప్పుకోవడంపై ఫోకస్ పెట్టింది. వరంగల్‌లో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరారు. మంత్రి కొండా సురేఖ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్‌సీ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఆయన శనివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వరంగల్ పార్లమెంట్ సీటు విషయంలో అసంతృప్తితో ఉన్న పసునూరి తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. దాంతో కాంగ్రెస్‌లో ఆయన చేరుతున్నారంటూ జోరుగా ప్రచారం జరిగింది. మరోసారి వరంగల్ ఎంపీ సీటును ఆశించి దయాకర్ భంగపడ్డారు. ఇటీవల వరంగల్ నేతలతో సమీక్ష నిర్వహించిన కేసీఆర్ కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు ఎంపీ సీటును కేటాయించారు. వరంగల్ ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని తాను కోరినప్పటికీ అధిష్టానం పట్టించుకోకపోలేదు. దాంతో పసునూరి దయాకర్ అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఎంపీ పసునూరి హస్తం గూటికి చేరారు. మరోవైపు బీజేపీకి చెందిన మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి శుక్రవారమే సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా, రాష్ట్ర ప్రభుత్వానికి సలహాదారు (క్రీడా వ్యవహారాలు)గా జితేందర్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## వినియోగదారుడా తెలుసుకో

వివిధ ప్రాంతాలలో తయారు అయ్యే వస్తువులు గాని, సేవలు గాని చిట్టచి వరకు ఉపయోగించే వారే వినియోగదారులు. వినియోగం లేకుంటే ఉత్పత్తిదారులకు ఉత్పత్తి చేయడానికి అవసరం ఉండదు. ఆర్థిక, వ్యాపార, ప్రచార రంగాలలో, సంస్థలు ఉత్పత్తి చేసే వస్తువులు, వారి సేవలను వినియోగించుకునే వ్యక్తిగా వినియోగదారుడు ఉంటాడు. వినియోగదారుడు ఒక వ్యక్తి కావచ్చు. కానీ తనకు నాణ్యత పరంగా లేదా మన్నిక పరంగా అనుకున్నట్లు లేదా కంపెనీ చెప్పినట్టు లభించక పోతే వినియోగదారునిగా ఉన్న సామాన్యుడు నష్టపోవాల్సిందేనా.. వినియోగదారుడు కొన్న వస్తువు నాణ్యత నిర్దేశించబడిన దాని కంటే తక్కువగా ఉంటే, దాని వలన కలిగే ఆర్థిక, ఇతర నష్టాలను ఆ వస్తువును తయారు చేసిన సంస్థ భరించాల్సి వుంటుందని సాధారణ పౌరుడు తెలుసుకోగలగాలి. అందుకే వినియోగదారులకు మద్దతుగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 15న నిర్వహిస్తారు. వినియోగదారుడు లేకుంటే అసలు వ్యవస్థనే ఉండదు. వినియోగదారులకు వారు వాడే వస్తువుల నాణ్యత గురించి, వస్తువుల సామర్థ్యం గురించి, వాటి స్వచ్ఛత గురించి, వాటి ధరల గురించి పూర్తి సమాచారాన్ని అందించడం కోసం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం జరుపబడుతున్నది. ఈ విషయాన్ని ప్రతి వినియోగదారుడు గుర్తుంచుకుంటే న్యాయం జరిగే అవకాశం ఉంది. దీని కోసం అంతర్జాతీయ వినియోగదారుల సంఘం 1983లో ప్రారంభం అయినప్పటికీ, మార్చి 15, 1962 నుండి ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం జరుపుకుంటున్నారు. మార్చి 15న అమెరికా దిగువ సభలో వినియోగదారు హక్కుల బిల్లును ప్రతిపాదించగా అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనెడీ అమెరికా ప్రజలకు మొదటి సారిగా నాలుగు వినియోగదారుల హక్కులు ప్రకటించడం, 1982లో అంతర్జాతీయ వినియోగదారుల సంఘం ప్రాంతీయ సంచాలకుడైన అన్వర్ ఫజల్ మార్చి 15 తేదీని ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించగా, ప్రపంచ వ్యాప్తంగా 1983 మార్చి 15 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1989 మార్చి 15న భారత ప్రభుత్వం కూడా వినియోగదారుల దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవం రోజున వినియోగదారుల్లో చైతన్యం నింపే కార్యక్రమాలు నిర్వహిస్తూ వినియోగదారులకు అన్ని విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. వినియోగదారుల హక్కులను సంరక్షించే ఉద్దేశంతో వారి హక్కులను కాపాడడం కోసం శాసనం ద్వారా వినియోగదారుల రక్షణ చట్టంను ఆమోదించారు. ఈ చట్టం వినియోగదారులకు అన్ని రకాల మోసాలు, అవకతవకల నుండి రక్షణను కల్పించి పరిష్కార, నివారణ మార్గాల ద్వారా వారికి నష్టపరిహారం అందించడంలో తోడ్పాటును అందిస్తుంది. వినియోగదారుడు సమాజంలో వినిమయం చేయబడే వస్తువుల లేదా సేవలను పొందే వ్యక్తి లేదా వ్యక్తులు. ఇలాంటి వ్యక్తుల హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారుల రక్షణ చట్టం చేయబడింది. దీని ప్రకారం ఒక వినియోగదారుడు కొన్న వస్తువు నాణ్యత నిర్దేశించబడిన దాని కంటే తక్కువగా ఉంటే దాని వలన కలిగే ఆర్థిక, ఇతర నష్టాలను ఆ వస్తువును తయారు చేసిన సంస్థ భరించాల్సి వుంటుంది. ఒక దేశం ఆర్థిక వ్యవస్థలో వినియోగదారులే కీలక పాత్ర వహిస్తారు. ఎందుకంటే తయారు అయ్యే వస్తువులు కానీ, సేవలను వినియోగదారులు వాడకుంటే ఉత్పత్తిదారులకు ఉత్పత్తి చేయడానికి ప్రేరణనే ఉండదు. వారి వస్తువుల లేదా ఉత్పత్తి, సేవల కోసం సమర్థవంతంగా పంపిణి చేయుటకు వ్యాపార నైపుణ్యత, విక్రయించడానికి ఒక లక్ష్యంను కలిగి ఉండాలి. వినియోగదారుల మార్కెట్లు, పారిశ్రామిక మార్కెట్లు, వాణిజ్య మార్కెట్లు, లాభాపేక్షలేని సంస్థలు, ప్రభుత్వ మార్కెట్లు, ఇవియేగాక అంతర్జాతీయ మార్కెట్ల ద్వారా కూడా వ్యాపారం నిర్వహించబడుతుంది. దేశంలో మారుతున్న శాస్త్ర, సాంకేతిక, విజ్ఞానాభివృద్ధి వల్ల ప్రజలకు వివిధ రంగాల్లో మరింత మెరుగైన సేవలందుతున్నాయి. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఇ – కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ఇదే సమయంలో ప్రజలను మోసగించే సైబర్ నేరాలు చోటుచేసుకుంటున్నాయి. వినియోగదారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్నది. దీంతో వినియోగదారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986 నాటి చట్టం స్థానం లో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పని చేసే వారు నిర్లక్ష్యంగా, మోసపూరితంగా వ్యవహరించినప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచంలోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో అంటే 3 నెలలు, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని దేశ వ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగదారుడు తమ వస్తువుల విలువలను పట్టి జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వినియోగదారుల కమిషన్ కు తమ కేసులను పెట్టవచ్చును లేదా తనకు పరిష్కారం కాకపోతే వినియోగదారుడు జాతీయ కమిషన్‌కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. క్రింది స్థాయి కమిషన్ తనకు తీర్పు ఇచ్చిన తేదీ నుండి ఒక నెలలోపు రాష్ట్ర కమిషన్ నిర్ణయాలకు వ్యతిరేకంగా అప్పీల్ చేయవచ్చు. రాష్ట్ర స్థాయి, జాతీయ కమిషన్ ముందు అప్పీల్ దాఖలు చేయడానికి ఎటువంటి రుసుము లేదు. జాతీయ కమిషన్ ఆదేశాలకు వ్యతిరేకంగా వినియోగదారుడు, సుప్రీంకోర్టులో 30 రోజులలోపు కేసును కూడా పెట్టవచ్చును. ఇన్ని సౌకర్యాలు ఉన్నా కూడా వినియోగదారుడు మేలుకొనలేక పోతున్నాడు. వినియోగదారుల ఫిర్యాదులకు స్పందించడానికినిర్వహించబడుతున్న జాతీయ వినియోగదారుల హెల్ప్ లైన్‌ను టోల్ ఫ్రీ నెంబర్ 1800–11–4000ను వినియోగదారుల వ్యవహారాల శాఖ ప్రారంభించి అన్ని పని దినాలలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు టోల్ ఫ్రీ నెంబర్ సౌకర్యాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది.

### వనపర్తి జిల్లాలో జోరుగా సాగుతున్న

# కట్టెల ట్రాక్టర్ల దందా



- ఫారెస్ట్ అధికారుల అండతో కొనసాగుతున్న మాఫియా
- అధికారులకు పక్కాగా సమాచారం ఇచ్చిన పట్టించుకొనడం లేదు
- అధికారుల నెల జీతం కన్నా రోజు వచ్చే కట్టెల బండ్ల మామూలే ఎక్కువ
- చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం నుంచి వస్తున్న కోట్ల రూపాయలను వృధా



వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 16 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని రోజు రోజుకు పెరిగిపోతున్న కట్టెల ట్రాక్టర్ల దందా. స్థానికులు ఫారెస్ట్ ఆఫీసర్లకు పక్కాగా సమాచారం ఇస్తున్న కూడా పట్టించుకోవట్లేదు అని వాపోతున్నారు. ప్రతిరోజు రాత్రి సమయంలో భారీగా ట్రాక్టర్లలో కలపను తరలిస్తున్నారు. కలుషితం కాకుండా మానావళిని కాపాడుతున్న పచ్చని చెట్లను విచ్చలవిడిగా నరికివేస్తున్నారు. యథేచ్ఛగా కలపను తరలిస్తున్నారు. వేసవిలో నీడనిచ్చే చెట్లు కనుమరుగు అవుతున్నాయని మండలం ప్రజలు ఆరోపిస్తున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో కట్టెల మిషన్లకు టన్నులకొద్దీ కలప తరలించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్‌లు, బొలెరో వాహనాలు, లారీలు కలప తరలిస్తున్నా, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని సమీప గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడిచి వ్యాపారాలు చేస్తున్నారంటే అధికారులు ఏ మేరకు వ్యాపారులతో లాలూచి పడ్డారో అర్థం చేసుకోవచ్చు. ప్రతి రోజు రోడ్డు మార్గాల్లో కలప తరలుతోంది. చీకటి, పగలు తేడా లేకుండా కలప తరలిస్తున్నారు. చేయి తడిపితే ఎటువంటి ఇబ్బంది ఉండదని, లేనిపక్షంలో వేలకు వేలు అపరాధ రుసుం వేసి చేస్తున్నారని అంటున్నారు. విపరీతంగా చెట్లు నరికివేయడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతిని వర్షాలు కురవక కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంటుందని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు. అడవులు కనుమరుగు అవడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చెట్ల నరికివేతను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు. మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది. అడవులను రక్షించడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి వేయాలంటే అటవీశాఖ, రెవెన్యూ శాఖ సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. కానీ ఇది ఎక్కడా అమలు కావడం లేదు. దీంతో అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను, గుట్టలను అడవులలో ఉన్నటువంటి చెట్లను నరికి వేస్తూ ఇటుక బట్టీలకు మరియు కట్టెల మిషన్లకు యథేచ్ఛగా తరలిస్తున్నారు. వన సంపద సంరక్షణ కోసం తీసుకువచ్చిన వాల్టా చట్టం అధికారులు నిర్లక్ష్యంతో నీరుగారుతోంది. నెలవారీ మామూళ్లు కి అలవాటు పడ్డ అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించడంతో కలప రవాణా వ్యాపారులు ఆడిందే ఆట పాడిందే పాట లాగా తమ దందాను మూడు పూలు ఆరు కాయలు లాగా కొనసాగిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయని మండలం ప్రజలు,ప్రకృతి ప్రియులు, మేధావులు అంటున్నారు.

### ఊళ్లలోకి జంతువులు

చెట్లను నరికివేయడం,అడవులను ధ్వంసం చేస్తుండటంతో జంతువులు ఆసరా కోల్పోయి ఊళ్లలోకి వస్తున్నాయి. నిత్యం చిరుతలు, ఎలుగుబంట్లు ఊళ్లలో సంచరిస్తున్న విషయాలు పత్రికల్లో చూస్తూనే ఉన్నాం. ఇక జింకలు, దుప్పిలు, నెమళ్లు మేత కోసం పంటపొలాలవైపు వస్తున్నాయి. అడవులు నాశనం చేయడంతోనే ఈ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆధునిక యంత్రాలను వినియోగించే గుట్టుచప్పుడు కాకుండా చెట్లను నరికి వేస్తూ వాహనాల్లో తరలిస్తున్నారు. ప్రతి రోజూ ట్రాక్టర్లు, లారీల ద్వారా కలప తరలుతోందనే విషయం తెలియదు.

### కాసులు కురిపిస్తున్న దందా

వేప, తుమ్మ చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదు. పంట చేలు గుట్టల ప్రాంతాలోని చెట్లు, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలు నేలకులుస్తున్నారు. కలప వ్యాపారులు తక్కువ ధరకు చెట్లను కొనుగోలు చేస్తున్నారు. వాటిని నరికి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ క్వింటాళ్ల చొప్పున అమ్ముకుంటున్నారు. చెట్ల నరికివేత పై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కలపను అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

### దళారులపై చర్యలు తీసుకోవాలి

మొక్కలను పెంచడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయిలు కేటాయిస్తూ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. చెట్లు నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రజలకు చెట్టు యొక్క ఆవశ్యకతను వివరించాలి. చెట్లను నరికివేసిన కారణంగా భవిష్యత్తులో మరిన్ని కరువు కాటకాలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా చెట్లను సంరక్షించాలి.

# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

### – అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం



వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 16(తీన్మార్ న్యూస్): ఢిల్లీ అక్రమ మద్యం కేసులో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు కుమార్తె బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమ అరెస్టు నిరసిస్తూ శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో భారత రాష్ట్ర సమితి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపుమేరకు భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ గట్టు యాదవ్ టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అక్రమంగా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితపై తప్పుడు కేసులు అరెస్టు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి కాంగ్రెస్ పార్టీలు భారత రాష్ట్ర సమితి నాయకులను టార్గెట్ చేస్తూ తప్పుడు కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మద్యమం కేసులో ఎలాంటి సంబంధం లేని ఎమ్మెల్సీ కవితను కక్ష సాధింపు చర్యగా బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని రాజకీయ లబ్ధి కోసం టిఆర్ఎస్ పార్టీపై కక్ష సాధింపు ధోరణికి పాల్పడుతుందని ఆరోపించారు. ప్రయత్నించిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రయత్నాన్ని పోలీసులు భగ్నం చేశారు. ముందుగానే దిష్టిబొమ్మను తయారు చేసుకుని రాజీవ్ చౌరస్తాలో దగ్ధం చేయడానికి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ నాయకుల నుంచి వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న దిష్టిబొమ్మను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి అనుమతి లేదని ఎస్సై తేల్చి చెప్పడంతో కొంతసేపు సద్దుమణిగిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు రహస్యంగా పోలీసులకు కనిపించకుండా చివరి నిమిషంలో మరో దిష్టిబొమ్మను తయారు చేసుకుని పోలీసుల కన్నుగప్పి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గంధం పరంజ్యోతి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి




ఆత్మకూర్, మార్చి 16(తీన్మార్ న్యూస్):బీవనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, కత్తెపల్లి గ్రామంలోని శ్రీ వీరభద్రుని సన్నిధికి శ్రీ శ్రీశైల జగద్గురుడా చిన్న సిద్ధి రామ పండిత రమ్య ని దర్శించుకుని పూజలో మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి పిసిసి చైర్మన్ గీతా సెల్ డిపార్ట్మెంట్ నాగరాజు గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, డిపిసిసి కోరు కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, పిసిసి క్యాంపెనింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ లక్ష్మి కాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు పరమేష్, టౌన్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, యువజన మక్తల్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్, మాజీ ఆత్మకూరు సర్పంచ్ మొగిలి గంగాధర్ గౌడ్, ఆత్మకూరు మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీను అమరచింత మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అమరచింత టౌన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, నర్వ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప సభ విజయవంతం

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 16(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నుండి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన బిజెపి శ్రేణులను అధిక సంఖ్యలో తరలించడం కోసం ప్రతి గ్రామానికి వాహనాలను ఏర్పాటు చేసి బిజెపి కార్యకర్తలను వారితో పాటు ఇతర పార్టీల వారిని తోలుకపోవడం విశేషమే.

నాగర్ కర్నూల్ పార్లమెంట్ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లిన కార్యకర్తలు మండల అధ్యక్షుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో దాదాపుగా 500 మంది కార్యకర్తలు తరలి వెళ్లినట్లు తెలిపారు. మోడీ



విజయ సంకల్ప సమ్మేళన విజయవంతం చేసినందుకు పెద్దమందడి మండల కార్యకర్తలకు ప్రజలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 16(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి తన పరిస్థితి బాలేక మరణించడం జరిగింది అది తెలుసుకున్న కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి తన ఉన్నంతకాలం తనతో పాటు తను కంపెనీలో పని చేశాడని తను మరణించాక తన కుటుంబం పరిస్థితి ఏమి బాలేదని గమనించి తను కంపెనీ వారి సహకారంతో వెంకటరెడ్డి కుటుంబానికి రూ.13000/– రూపాయలను వారికి అందజేశారు. ఫ్యూచర్లో తన కొడుకు కానీ కుమారి చదువులో కానీ ఎలాంటి ఆపద విషయంలో కానీ తను ఉంటానని భరోసాతో తన ఫ్యామిలీకి నమ్మకం తెలియచేసి అతని ఇంటి దగ్గరకి పెళ్లి ఆ కుటుంబాన్ని కలిసి వాళ్లకి ధైర్యాన్ని ఇచ్చాడు.

# వివాహ వేడుకలకు హాజరై, నూతన వధూవరులకు ఆశీర్వదించిన

### – ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్



భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 14తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం, బోగారం గ్రామానికి చెందిన రాపోలు సాంబయ్య కుమారుడు రాపోలు అరవింద్ వివాహం వలిగొండ మండలం, సుంకిశాల గ్రామంలో జరిగిన వివాహ వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూనూరు జశ్వంత్, కూనూరు బక్కులు, వనం సిద్దేశ్వర్, కడారి దేవుడు, రాపోల్ నాగరాజు, జల్లా వరుణ్, అంతటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం

- దేవరకద్ర నియోజకవర్గం టిఆర్ఎస్ ఖాళీ
- సీఎం ప్రజాపాలన నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరికలు
- ఇందిరమ్మ రాజ్యంతోనే పేదల సంక్షేమం
- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న అడ్డాకుల వైస్ ఎంపీపీ రాధిక జయప్రకాష్
- కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్యారెంటీలను పేదలకు అందిస్తాం
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి





దేవరకద్ర ప్రతినిధి, మార్చి 16(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ఎప్పుడు పేదల పక్షం పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండల వైస్ ఎంపీపీ, రాచాల గ్రామ ఎంపీటీసీ రాధిక జయప్రకాష్ దంపతులు మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతి గ్యారెంటీని పేదలకు అందిస్తామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, ఇందిరమ్మ రాజ్యంతోనే పేదల సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దోపిడీ చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కార్పొరేషను ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర ప్రచారం కార్యదర్శి దండుగుల వెంకటరమణ



ఇబ్రహీంపట్నం, మార్చి 16(తీన్మార్ న్యూస్): వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘం రాష్ట్ర ప్రచారం కార్యదర్శి దండుగుల వెంకటరమణ కాంగ్రెస్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరలను మరిచి పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ విస్మరించారన్నారు. నేడు వడ్డెర కార్పొరేషన్ లేకపోవడం తో వడ్డెరలు ఆందోళన చెందుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డెరలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై విసుగు చెందిన వడ్డెరులు కాంగ్రెసు ను గెలిపించారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరలను విస్మరించిందని తెలిపారు. వడ్డెరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి వడ్డెర ప్రజలను మోసం చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గతములో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి11 బీసీ కులాలకు గాను కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ గా ఏర్పాటు చేయడం జరిగిందని, 2023 లో 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది అందులో బీసీ సంక్షేమం ఒక భాగం దానిలో మన వడ్డెర కులము ఒకటి ముదిరాజ్, యాదవ, కురుమ, మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ, విశ్వకర్మ, వడ్డె, (మేనిఫెస్టో లో క్రమ సంఖ్య 186), రజక, పెరిక, సంచార జాతులు వీటిలో వడ్డెర కులాన్ని మినహాయించి 9 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మంత్రిమండలి తీర్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వము వడ్డెరలకు చేసిన అన్యాయము దుర్మార్గమైనటువంటి పని ఇంతకంటే మరొకటి ఉండదు. దయచేసి ఇప్పటికైనా వడ్డెరలు అందరూ పార్టీలకతీతంగా ఐక్యమై మన కోసము ముందు భవిష్యత్తు తరాల కోసము మనమందరము పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. రానున్న రోజుల్లో వడ్డెర యువత ముందుకు రావాలని రాష్ట్ర కమిటీ ఏ పిలుపునిచ్చిన అందరు కూడా సహకరించి ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. రాష్ట్రంలో కులం కోసం కష్టపడే వారికి వడ్డెర కార్పొరేషన్ ఇవ్వాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు.

# జితేందర్ రెడ్డి చేరిక కాంగ్రెస్ పార్టీకి బలం

- పార్లమెంట్ సీటు ముఖ్యమంత్రి కి బహుమతిగా
- పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి





దేవరకద్ర ప్రతినిధి, మార్చి 16(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత మొదటిసారి జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి విచ్చేసిన ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వానికి క్రీడా వ్యవహారాల సలహాదారుగా నియమితులైన జితేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనంతరం నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన మంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన జితేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. జితేందర్ రెడ్డి చేరిక కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరుస్తుందని కోరారు. రాబోయే ఎన్నికల్లో మహబూబ్ నగర్ పార్లమెంట్ సీటును భారీ మెజార్టీతో గెలిచి ముఖ్యమంత్రి కి బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు.

# లోకసభ ఎన్నికలకు ముందు రాజకీయ కక్షతోనే అరెస్టు

- కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా వాడుకుంటున్న మోడీ ప్రభుత్వం
- ఇది ఖచ్చితంగా తెలంగాణపై దండయాత్ర
- బీజేపీ నీచ రాజకీయాన్ని ప్రజలు గమనిస్తున్నారు... తిరగబడతరు
- బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి





ఇబ్రహీంపట్నం, మార్చి 16(తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమని, సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉండగా ఈ డీ సోదాలపేరుతో అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రోజు ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా సాగర్ హైవే పై బారీ ర్యాలి నిర్వహించి, రాస్తారోకో చేప్పటి ధర్నా నిర్వహించారు. అనంతరం బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రధాని నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసి మోది దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా వాడుకుంటున్న మోడీ ప్రభుత్వం అని ఆయన అన్నారు. రాజకీయ సీరియల్ తలపించేలా ఇన్నిరోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ తీరా లోకసభ ఎన్నికలకు ముందు అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్షలకోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడమేనని ఆయన దుయ్యబట్టారు. ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేన న్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకుపోయిన రాష్ట్రాన్ని చెల్లా చెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బీజేపీ జాతీయ నేతలు పన్నిన రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. రాజకీయ కుయుక్తులతో తెలంగాణ సాధకుడు కేసీఆర్ మనోధైర్యాన్ని ఇంచుక మందం కూడా కదిలించలేరని, ఇటువంటి ఎన్నో ఆటుపోట్లను చూసిన ఉక్కుగుండె కేసీఆర్ ది అన్నారు. ఇటువంటి చర్యలకు బెదిరేదిలేదనీ, ఎమ్మెల్సీ కవితకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలుస్తుందని స్పష్టం చేసారు. ఈ వ్యవహారం పై చట్టసభల్లో న్యాయస్థానాల్లో పోరాడుతామ న్నారు. కవిత ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, బంటి యూత్ పోర్స్, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జన గణనతో పాటు కులగణన చేపట్టాలి

- యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చిలకాని వెంకట్ యాదవ్



భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 16(తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో జన గణనతో పాటు కుల గణన చేపట్టాలని, అప్పుడే అసలైన లబ్ధిదారులకు న్యాయం చేకూరుతుందని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చిలకని వెంకట్ యాదవ్ అన్నారు. యాదవ విద్యావంతుల వేదిక భువనగిరి పార్లమెంటు స్థాయి సన్నాక సమావేశం భువనగిరిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి దగ్గర ఫంక్షన్ హాల్ లో శనివారం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు చిలకాని వెంకట్ యాదవ్, అతిధులుగా గౌరవ సలహాదారు బేరి రామచందర్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి సతీష్ యాదవ్, సిద్దిపేట గొర్ల కాపర్ల సంఘం అధ్యక్షులు శ్రీహరి యాదవ్, జనగామ జిల్లా అధ్యక్షులు పాండు కృష్ణ యాదవ్, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు వేల్పుల యాద మల్లయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ వడిసెల్ల కృష్ణ యాదవ్,రాసాల దత్తు యాదవ్, జిల్లా నాయకులు ముక్కాముల దుర్గయ్య యాదవ్, కార్యదర్శి శెట్టి రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలకాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జన గణనతో పాటు కుల గణన వెంటనే చేపట్టాలని, ఎస్ఎస్టి రిజర్వేషన్ పునరుద్ధరించాలని, ఓబీసీ చట్టాన్ని రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసింది కానీ యాదవులకు కురుమలకు వేరువేరుగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి తగిన నిధులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి పార్టీ నుంచి ముగ్గురికి యాదవులకు చట్టసభలో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాక సింహాద్రి యాదవ్, పడమటి సోమవారం సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్, నరేష్ యాదవ్,సాయి యాదవ్ గోగు వెంకటేశ్ యాదవ్, దొండ శ్రీశైలం యాదవ్, నరేష్ యాదవ్, లొడంగి మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# రాజీమార్గంలో సమస్యల పరిష్కారం శాంతి భద్రతలకు సూచిక

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్ పిలుపు





రామన్నపేట, మార్చి 16(తీన్మార్ న్యూస్): రాజీమార్గంలో సమస్యల పరిష్కారం శాంతిభద్రతలకు సూచిక అని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ చందన లు పిలుపునిచ్చారు. మెగా లోక్ అదాలత్ లో భాగంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో కార్యక్రమానికి ప్రారంభానికి ముందు జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సివిల్, క్రిమినల్, ఏ కేసులు ఐన పరిష్కారం ఇరు పార్టీలు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవచ్చని తద్వారా గ్రామాలలో శాంతిభద్రతలు నెలకొంటాయని వారు అన్నారు. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, అందరు కూడా కృషి చేయాలని వారు కోరారు. కక్షిదారులు కోర్టును సంప్రదించి వారి సమస్యలు పరిష్కరించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శోభన్ బాబు, ప్రభాకర్, మొగులయ్య డేవిడ్, మామిడి వెంకట్ రెడ్డి, యాదస్ యాదయ్య, దినేష్, సత్తయ్య, పోలీస్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మల్లయ్య, కోర్టు సూపర్డెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, మండల లీగల్ సర్వీస్ అథారిటీ కమిటీ బి. సాయిదీప్, కోర్ట్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి మాజీ సర్పంచుల ఫోరం వినతి



రాజపేట, మార్చి 16(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో సర్పంచుల అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని తెలంగాణ సర్పంచుల సంఘం కోరుతూ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలలో స్టేట్ ఎస్ఎఫ్సి. నిధులు రాక 2 సంవత్సరాలు గడుస్తున్నదని, ఎస్.ఎఫ్.సి నిధులు విడుదల చేయాలని, కొన్ని గ్రామ పంచాయతీలలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామి పథకం క్రింద మంజూరయిన వైకుంఠ దామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, క్రీడాప్రాంగణములు, గ్రామ పంచాయతీ భవనములు, సిసి. రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పనులు చేసినారన్నారు. ఇట్టి బిల్లులు ఇప్పటికీ రాక కొంత మంది సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు కూడ చేసుకొన్నారన్నారు. కావున తక్షణమే ప్రతి గ్రామపంచాయతిలో ఉన్న సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తూ కోరారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో పుష్పగుచ్ఛంతో సత్కరించి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు జూకంటి మమత బాలస్వామి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు మిస్సింగ్.... కేసు నమోదు



టేక్మాల్, మార్చి 16(తీన్మార్ న్యూస్): రెండు రోజుల క్రితం యువకుడు మిస్సయిన సంఘటన మెదక్ జిల్లా మండలం పల్వంచ లో చోటు చేసుకుంది. టేక్మాల్ ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం పల్వంచ గ్రామానికి చెందిన పల్వంచ భూమయ్య 25 వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గురువారం సాయంత్రం టేక్మాల్ చర్చికి వెళ్ళొస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేడు. భూమయ్య తండ్రి రామయ్య శుక్రవారం ఉదయం తన బోరు వద్దకు వెళ్ళగా అక్కడ సైకిల్ మోటార్ కనిపించింది. ఎక్కడికి వెళ్లాడో తెలియక బంధువుల వద్ద చుట్టూ పక్కల వెతికిన ఆచూకీ దొరకక పోవడడంతో ఆతని భార్య నీరజ శనివారం టేక్మాల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇంట్లో నుండి వెళ్ళే సమయంలో తెల్ల గీతల ఎర్ర అంగీ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఎత్తు 5 అడుగులు రంగు తెలుపు బోత్తు జుట్టు కటింగ్ ఉంటుంది.

# పెరిక కుల బోర్డు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**- గోదాసు శ్రీమన్నారాయణ మాజీ టెలికాం బోర్డు మెంబర్**



రామన్నపేట, మార్చి 16(తీన్మార్ న్యూస్): పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటుచేసి క్యాబినెట్లో ఆమోదం పొందడానికి కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి మరియు మంత్రులు పొన్నం ప్రబాకర్ దూదిల్ల శ్రీధర్ బాబు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం లకు మాజీ టెలికాం బోర్డు మెంబర్ గోదాసు శ్రీమన్నారాయణ అధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. మాట్లాడుతూ జిల్లాలోని పెరిక కులస్తులందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నమని అన్నారు. ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన ఏ ఒక్కరు మా గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఈ కార్పొరేషన్ మా చిరకాల కోరిక అని అన్నారు. ఈ బోర్డు ద్వారా మా అందరిలో ఆత్మవిశ్వాసంతో ఎంతో ఉన్నత స్థనాలకు చేరుకుంటామని అన్నారు. మా పెరిక కులస్తులందరం కలిసి రాబోయే ఎంపీ మరియు స్థానిక ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధులను గెలిపించాడానికీ మావంతు సహాయ సహకారాన్ని అందిస్తామని, నిర్మోహమాటంగా తెలియచేయుచున్నామనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ రైల్వే బోర్డు మెంబర్ గోదాసు సుగ్రీవులు, కోట సుధాకర్, గోదాసు పృథ్వీరాజ్, గోదాసు శ్రీనివాస్, ఎగ్గే రాజు, బాల్తు నాగయ్య, గోదాసు సాయి, కండే పరశురాములు, కోట నరేందర్, ముత్తినేని మల్లేశం, మునీశ్వర్, గట్కా నవీన్, కోట రవి, బుర్రి ఉపేందర్, కానుగంటి మలిశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ సేవా అవార్డు -2024 ను పొందిన కొడారి వెంకటేష్

**- పద్మశ్రీ శాంతా సిన్హా మేడం చేతులమీదుగా ప్రధానం**

**- పిల్లల హక్కులు, మహిళా సాధికారత కృషికి గుర్తింపు**





భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 16(తీన్మార్ న్యూస్): ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా "సంకల్ప్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ప్రకటించిన రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డు లలో "కమ్యూనిటీ సర్వీస్ అవార్డు-2024" కు భువనగిరి కి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ ఎంపికయ్యారు. శుక్రవారం హైదరాబాద్ లోని చందానగర్ లోని హొటల్ స్వాగత్ రెసిడెన్సీ లో జరిగిన ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ శాంతా సిన్హా మేడం చేతులమీదుగా కొడారి వెంకటేష్ అవార్డు ను అందుకున్నారు. "సంకల్ప్ ఫౌండేషన్ " ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయిలో వివిధ రంగాలలో సేవలందించిన, మరియు ప్రత్యేక ప్రతిభను కనబరిచిన వారికి ఈ అవార్డులను అందజేశారు. ముఖ్యంగా వ్యవసాయ, చేనేత, పారిశుధ్య, పారిశ్రామిక, మహిళా హక్కుల, మహిళా సాధికారత, పిల్లల హక్కుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ, ఆద్యాత్మిక ,తదితర అంశాలపై పనిచేసిన వారిని గుర్తించి అవార్డులు అందజేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో గత దశాబ్ద కాలంగా, పిల్లల హక్కుల పరిరక్షణ కోసం, మహిళా సాధికారత కోసం కృషి చేసిన కొడారి వెంకటేష్ రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ పిల్లల హక్కుల కోసం, మహిళా సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తున్న మా మార్గదర్శి పద్మశ్రీ శాంతా సిన్హా మేడం చేతులమీదుగా అవార్డును అందుకోవడం చాలా గర్వంగా, మరియు ఆనందంగా ఉందన్నారు. సంకల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ రోజీ గంద్ర మేడం ఆద్వర్యంలో లభించిన ఈ అవార్డుతో సామాజిక భాద్యత మరింత పెరిగిందన్నారు. నాతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నల్గొండ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చింత కృష్ణ, యాదాద్రి భువనగిరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఎర్ర శివరాజ్, సూర్యాపేట జిల్లా పీపుల్స్ ఫౌండేషన్ డైరెక్టర్ యాతాకుల సునీల్ లు ఎక్సలెంట్ అవార్డులకు ఎంపికైనారని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎక్సలెన్స్ అవార్డు ఎంపికకు సహకరించిన వికారాబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఇ.వెంకటేష్, సభ్యులు ధనసిరి ప్రకాష్ లకు కొడారి వెంకటేష్ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.



# ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జేండగే**



భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 16(తీన్మార్ న్యూస్): ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం నాడు సాయంత్రం 3.00 గంటలకు భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశమైనారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, 24,



48,72 గంటలలో నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు స్థలాలలో పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, అడ్వర్టయిజ్మెంట్స్, కటౌట్స్ తొలగించాలని ఆదేశించారు. 1950 ద్వారా, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని, అలాగే "సి" విజిల్ యాప్ ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఎంసిసి. టీములు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోం, నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ పార్లమెంట్ ఎంపి కాంగ్రెస్ టిక్కెట్ స్థానిక మాదిగ ల కే కేటాయించాలి

**- గనిపాక ప్రదీప్ మాదిగ మాదిగ హక్కుల దండోరా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు**



వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 16(తీన్మార్ న్యూస్): రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ ఎంపి టిక్కెట్ స్థానిక మాదిగల కే కేటాయించాలి, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండ మోసం చేసింది కావున ప్రస్తుతం రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రాష్ట్ర ప్రభుత్వం లో మాదిగ ల కు సముచిత స్థానం కల్పించాలి. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ స్థానిక మాదిగల కు కేటాయిస్తే బారి మెజారిటీతో గెలిపి స్తాము అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం లో మాదిగల కు స్థానం కల్పించాలని, రాష్ట్రం లో ఉన్న వివిధ కార్పొరేషన్ చైర్మన్ ల ఎంపికలో మాదిగ లకు ప్రాధాన్యత ఇవ్వాలని మరియు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

# పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లకి సూచన**

**- చేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 16(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు తెలిపారు. శనివారం నాడు ఆయన రాష్ట్ర డిజిపి రవిగుప్తాతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియను సమీక్షిస్తూ, ఈరోజు భారత ఎన్నికల సంఘం పార్లమెంట్ సాధారణ ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిందని, ఎన్నికల నిబంధనలను అమలుచేస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని స్థాయిలలో ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. 24, 48, 72 గంటలలో నిర్వహించాల్సిన పనులు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో




సర్వైలైన్స్, వీడియో వీవింగ్ టీములు క్షేత్రస్థాయిలో పటిష్ట పర్యవేక్షణ చేయాలని, కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబరు 1950, కంట్రోల్రూమ్, సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాలని, జిల్లా స్థాయిలో 24 గంటలు కంట్రోల్ రూమ్ పనిచేయాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించాలని, వల్నరబుల్ మ్యాపింగ్ నిర్వహించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని తెలిపారు. ప్రతి రోజూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై తీసుకున్న చర్యలను, ఫిర్యాదులను సకాలంలో పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ బందోబస్తు పటిష్టంగా చేపట్టాలని, అంతరాష్ట, సరిహద్దు చెక్ పోస్టులలో నిఘా ఏర్పాట్లు చేయాలని, ప్రతి రోజూ లిక్కర్ అమ్మకాలపై నిఘా ఉంచాలని తెలిపారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇవిఎం ప్రదర్శనల కేంద్రాల ఏర్పాటుతో ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ తో పాటు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను మీడియా తో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని, సువిధ ద్వారా ఇచ్చే అన్ని అనుమతులకు తగు ఏర్పాట్లు చేయాలని, ప్రజాప్రతినిధ్య చట్టం కింద 129 సెక్షన్ పై అందరికీ అవగాహన కల్పించాలని, శాంతి భద్రతలు, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, బందోబస్తు ప్రణాళిక, ఎన్నికల వెబ్ పోర్టల్ అప్డేట్ చేయడం, నగదు, మద్యం సీజ్ చేయడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి తు.చ తప్పకుండా అమలు చేయడం, ఎన్నికలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోం, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్

**- అన్ని కోర్టుల ప్రాంగణంలో లోక్ అదాలత్ ఏర్పాటు**

**- రాజీ మార్గమే రాజ మార్గం**



భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 16(తీన్మార్ న్యూస్): శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో ఉదయం 10.30 గం.ల నుండి సాయంత్రం వరకు నిర్వహించబడింది. ఈ జాతీయ లోక్ అదాలత్ ను కోర్టు ప్రాంగణములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ.జయరాజు ప్రారంభించారు. ఈ కార్యాక్రమములో న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ద్వారా ప్రజలకు ఉచిత న్యాయం, న్యాయవిజ్ఞానం అందచేయటమే కాకుండా లోక్ అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొని స్నేహపూర్వక వాతావరణములో ఉండటమే కాకుండా,



సివిల్ కేసులను కూడా పరిష్కరించుకొని తమ కుటుంబ శ్రేయస్సుకు, ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుందని, రాజీయే రాజ మార్గమని, ఈరోజు లోక్ అదాలటత్ లో వరకట్నం క్రిమినల్ కేసులోని ఇరువురు భార్యా భర్తలు వారి వివాదాన్ని విడనాడి తిరిగి వారి వైవాహిక జీవనములో కలువటం, మరొక క్రిమినల్ కెసులో తండ్రి కొడుకు కలసి జీవించేటట్టు రాజీ పడటం విశేషం అని తెలిపి జిల్లా మొత్తంగా 8 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేయదమైనదని, కేసుల పరిష్కారానికి జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం ఎంతో కృషి చేశారని, పోలీసువారు వివిద రకాల విధులలో నిమగ్నమై ఉంటూ సమయం కేటాయించలేని పరిస్తితులలో కూడా జిల్లాలోని పెండింగు కేసులను పరిష్కరించవలెనని చేసిన సూచనలకు అనుగుణముగా కృషి చేశారని తెలిపారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె దశరథ రామయ్య మాట్లాడుతూ జిల్లాలో అధిక కేసుల పరిష్కారానికి తరుచుగా న్యాయధికారులతో, పోలీసువారితో సమావేశలు నిర్వహిస్తూ, తగిన సూచనలు చేస్తూ జాతీయ లోక్ అదాలత్ లో అందరి సహకారంతో అధిక కేసుల పరిష్కారం సులువు అయిందని, జిల్లాలోని న్యాయమూర్తులతో పాటు పోలీసు యంత్రాంగం, న్యాయవాదులు మంచి సహకారం అందించారని, జిల్లాలో న్యాయ సేవలు విస్తృత పరచటానికి అన్ని శాఖల సహకారం, సమన్వయము అవసరమని, రాష్ట్రంలో యాదాద్రి జిల్లాను ఉన్నత ప్రగతిలో ఉంచవచ్చని తెలిపారు. ఈ కార్యాక్రమములో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతీదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ మరియు కార్యదర్శి,





జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి. నాగేశ్వర్ రావు, అదనపు డి.సి.పి. లక్ష్మినారాయణ, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పిపి.లు శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, స్వామి, పద్మజ, ప్రభుత్వ న్యాయవాదులు బి.కేశవ రెడ్డి, బాబూరావు, న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్.జయపాల్, జి.శంకర్, కక్షిదారులు, పోలీసు యంత్రాంగం, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 6278 క్రిమినల్ కేసులు, 9 సివిల్ కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు టెలిఫోన్ ఋణ బకాయల కేసులు 17, ఎస్.బి.ఐ. 9 కేసులను, ట్రాఫిక్ చలాన కేసులు 3,09,615 మొత్తం 315928 పరిష్కరించబడ్డాయి.

# రోడ్డు దాటుతుండగా ప్రమాదం

**- అక్కడికక్కడే వ్యక్తి మృతి**

చిట్యాల, మార్చి 16(తీన్మార్ న్యూస్): ఇంటి నుండి బయటికి వెళ్లి రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగి అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందారు. వివరాల్లోకి వెళ్లితే శనివారం రోజు ఫిర్యాదుదారులు ఇచ్చిన సమాచారం వనం వెంకటమ్మ భర్త రాములు, వయస్సు 43 సంవత్సరాలు, కులం: ఎస్టీ ఎరుకల, వృత్తి: కూలీ, టిఆర్ నగర్, జగిత్యాల పట్టణం ఐదు రోజుల క్రితం వెంకటమ్మ, రాములు దంపతులు అనారోగ్యంతో ఉన్న తమ కుమార్తెను ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చిట్యాల పట్టణానికి వచ్చారు. శుక్రవారం సుమారు 21.30 గంటల సమయంలో ఆమె భర్త రాములు టీ తాగుతానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. సుమారు 22.00 గంటల సమయంలో టీ తాగి తన భర్త రోడ్డు దాటుతుండగా, అశోక్ లేలాండ్ దోస్త్ టిఎస్ 05 యుడి 5963 నెంబరు గల వాహనం డ్రైవరు చిట్యాల పట్టణం నుండి భువనగిరి వైపు అతివేగంతో, అజాగ్రత్తగా నడుపుకుంటు వచ్చి రోడ్డు దాటుతున్న ఫిర్యాది భర్తను డీ కొట్టింది. దీంతో ఆమె భర్త రాములుకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే చనిపోయాడని ధరఖాస్తు ఇవ్వనైనది. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేయనైనది.



# విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

## విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు, పెన్సిల్ లను పంపిణి చేసిన దేవేందర్ గౌడ్



పరకాల, మార్చి 16 (తీన్మార్ న్యూస్): పరకాల మండలం మల్లక్కపేట గ్రామం నందు ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 80 పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను, పెన్సిళ్లను నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని జయిస్తూ విజయం సాధించాలని అన్నారు. ఎల్లుండి నుంచి పదవ తరగతి ప్రారంభం అవుతున్న సందర్భంగా పరీక్ష సమయంలో విద్యార్థులకు ఒత్తిడి ఉంటుందని దానిని పక్కకు పెడుతూ లక్ష్యంవైపు దూసుకెళ్లాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉన్నత విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. విదేశీ విద్యకు ఆర్థిక చేయూతనిస్తుందని చెప్పారు. అనంతరం విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉమ్మడి పరకాల మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గడల రమేష్, కంటాత్మకూరు యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల వినయ్, పాలకుర్తి కిషోర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి కోయ ప్రజలకు సోలార్ లైట్స్ పంపిన చేసిన మంత్రి దనసరి అనసూయ



తాడ్వాయి, మార్చి 16 (తీన్మార్ న్యూస్):: ములుగు జిల్లా పరిధిలోని గుత్తి కోయ గ్రామాలకు హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ , పస్రా, తాడ్వాయి, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుత్తి కోయ గ్రామాల ప్రజలకు మొదటి విడతలో భాగంగా 50 సోలార్ లైట్ ను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి బ్యాంక్ ముందుకు వచ్చి ములుగు లాంటి ప్రాంతాలలోని గుత్తి కోయ గ్రామాలకు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని మంచి పనుల చేసేవారికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హెచ్డిఎఫ్సి అధికారులు మరిన్ని స్వచ్ఛంద సేవ కార్యక్రమాలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అనంతరం హెచ్డిఎఫ్సి సర్కిల్ అధికారి విశాల్ భాటియా మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో సీతక్క లాంటి నాయకురాలు ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. కరోనా సమయంలో సీతక్కతో కలిసి ములుగు నియోజకవర్గంలో ప్రజలకు చేయడం జరిగిందని , చాలా గుర్తుకు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో అంధకారంలో గుత్తి కోయ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి దృష్టిలో ఉంచుకొని మొదటి విడతలో భాగంగా 50 సోలార్ లైట్స్ అందించడం జరిగిందని అదేవిధంగా మరొక దాఫాలో సోలార్ లైట్స్ ములుగు జిల్లాలోని గుర్తుకే గ్రామాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చిత్రామిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ , ఏటూరు నాగారం అదనపు ఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్, ములుగు హెచ్డిఎఫ్ బ్రాంచ్ మేనేజర్ సురేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో బాలలకు సంపూర్ణ ఆరోగ్యం

## సిడిపిఓ స్వాతి, సిసిఐ రాణి



వెంకటాపూర్, మార్చి 16 (తీన్మార్ న్యూస్): పోషకాలతో కూడిన పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సిడిపిఓ స్వాతి, సిసిఐ రాణి అన్నారు. శనివారం వెంకటాపూర్ మండల కేంద్రంలో సీడిపిఓ, ఐసీడీఎస్ ములుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరిగిన పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలో పోషణ పక్ష కార్యక్రమంలో భాగంగా చేతుల శుభ్రత గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో వచ్చే చిరుధాన్యాలు, గుడ్లు, ఆకు కూరలు




వలన కలిగే లాభాలను వారు వివరించారు. అంగన్వాడి కార్యకర్తలు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాల్లో మహిళలు గర్భిణీలు, బాలికల, పిల్లల రక్తహీనత తగ్గించేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్వాతి, రాణి తెలిపారు. మహిళలు,పిల్లలు ఎలాంటి సమస్య ఉన్న 181,1098, ఫోన్ చేసి సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో CHLCO నరేష్, CHLCW నాగమణి,అంగన్వాడీ టీచర్స్ మంజుల, రజిత, షాహిన్ సుల్తానా, ఫరిదా, తల్లులు, పిల్లలు, పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్న ప్రజలు

## బిఆర్ఎస్, బిజేపి పార్టీలపై అసహనంతో పార్టీల నుండి భారిగా చేరికలు

## వినయ్ భాస్కర్ పై అసహనం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు

## బలం పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీ : నాయిని



వరంగల్, మార్చి 16 (తీన్మార్ న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేఖ విధానాల పట్ల విసుగెత్తి కాంగ్రెస్ పార్టీలో చేరారు అని బడుగు బలహీన వర్గాల, పేదల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ ధ్వారా నే సాధ్యం అని అన్నారు. శనివారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ఈ రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో, మాజీ ఎమ్మెల్సీ మరియు వరంగల్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి భాస్కర్ మరియు వరంగల్ పశ్చిమ కార్పొరేటర్లు 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలిగంటి రాములు 54వ డివిజన్ కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ముఖ్యమంత్రి శ్రీఎనుముల రేవంత్ రెడ్డిని కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న, 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమన్, 31వ డివిజన్ కార్పొరేటర్ మామిళ్ళ రాజు, అజిజ్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తాటిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, అబుబాకర్, మర్రి జనార్ధన్ పటేల్, బొజ్జ సమ్మయ్య, నలుబోలా సతీష్, డాక్టర్ శ్రావణ్ కుమార్ గారు, యుగేందర్, రత్నాకర్, గాండ్ల స్రవంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కేంద్ర సర్కార్ ఖూనీ చేస్తున్నది

## కవిత అరెస్ట్ అంటే మహిళలపై ఉక్కు పాదం మోపడమే

## మోడీ రాకముందు.. ఈడీ వస్తుంది

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



వరంగల్, మార్చి 16 (తీన్మార్ న్యూస్): భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కెసిఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా బాలసముద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయం నుండి కాళోజి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైఠాయించి కాళోజీ జంక్షన్ లో ధర్నా చేశారు. ఈ ధర్నా సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడం, పదేళ్ల నుండి కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి మోడీ, అమిత్ షా ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల పై ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుందన్నారు. మోడీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన, ప్రజల పక్షాన ఎవరు పోరాటాలు చేసిన, ప్రజల హక్కులు కోసం, రైతుల హక్కులు కోసం ఎవరు పోరాడిన ఆ వ్యక్తుల పైన,సంఘాల పైన, సంస్థల పైన,పార్టీల పైన, నాయకుల పైన కక్షపూరితంగా వ్యవహరిస్తూ, కేంద్ర ఆధీనంలో ఉన్నటువంటి సిబిఐ, ఐటి,ఈడి దాడులు చేయించి, అక్రమ అరెస్టులు చేయిస్తూ, అందరిని కూడా భయభ్రాంతులను గురి చేస్తున్నారని అన్నారు. దేనికి కూడా భయపడేది లేదని అన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం రైతుల పక్షాన ఢిల్లీలో వారికి అండగా నిలబడినటువంటి కేసీఆర్ ప్రభుత్వాన్ని దృష్టిలో ఉంచుకొని అప్పటినుండి కేసీఆర్ పైన, కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామీకంగా ఏర్పడినటువంటి ప్రభుత్వాలను కూల్చి, బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. కేసీఆర్ మనోస్థైర్యాన్ని దెబ్బ తీయాలనే ఉద్దేశంతో గతంలో, ఇప్పుడు ఎమ్మెల్యేల పైన, ఎంపీల పైన, మంత్రులపైన, ఈ డి,ఐటి దాడులు చేయిస్తున్నారని అన్నారు.తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడేటువంటి కేసీఆర్ పుత్రిక కవిత ను అకారణంగా ఈడీ దాడులు చేసి, అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కవిత అరెస్టు అంటే తెలంగాణ మహిళలపై ఉక్కు పాదం మోపడమే అని భావిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని ధ్వజమెత్తారు.



ఇలాంటివి ఎన్ని చేసినా కూడా కెసిఆర్ ఆత్మస్థైర్యం దెబ్బ తిన్నదని, గులాబీ సైనికులు మరింత పట్టుదలతో పని చేయాలని హితువు పలికారు. క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. సుప్రీం కోర్టు గడువు ఇచ్చినా కూడా ఈ డి కోర్టును ధిక్కరించిందన్నారు. కోర్టు లపై గౌరవం ఉందని, ఈ డి పైన పోరాటం చేస్తామని, కోర్టు లోనే తేల్చుకుంటామని అన్నారు. శాసనమండలి సభ్యుడు బస్వ రాజు సారయ్య మాట్లాడుతూ ముందస్తు ఇన్ఫర్మేషన్ లేకుండా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం బిజెపి కుట్ర అని అన్నారు. ఎన్నికల ముందు మోడీ రాకముందు ఈడి వస్తుందని నిజం తేటతెల్లమైందన్నారు. మోడీ, అమిత్ షా, బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ సుధీర్ కుమార్, రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మాజీ కూడా చైర్మన్లు సుందర్ రాజు యాదవ్, మర్రి యాదవ రెడ్డి, వరంగల్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, కార్పొరేటర్లు సోదా కిరణ్, ఇమ్మడి లోహిత రాజ్, బొంగు అశోక్ యాదవ్, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్లు తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, పులి రజనీకాంత్, మైనార్టీ సెల్ అధ్యక్షులు నయీముద్దీన్, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం

## - నేరేడుచర్ల కమ్మ సంఘం



నేరేడుచర్ల, మార్చి 16(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంచలనాత్మక నిర్ణయం తీసుకొని వేద కమ్మ కులస్తులకు ప్రోత్సహించేందుకు పూనుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభినందనీయమని రావులపల్లి ప్రసాద్, సుంకర క్రాంతి కుమార్ లు అన్నారు.

నేరేడుచర్ల లో కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్ల కమ్మ బంధువులు సమావేశం ఏర్పాటుచేసి తెలంగాణలో ఉన్న కమ్మ కులస్తులు కులంలో పెద్దవారే తప్ప ఆర్థికంగా పేదవారు ఎంతోమంది ఉన్నారని ఆ విషయాన్ని గుర్తించి ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధి కోసం అభ్యున్నతి కోసం పాటుపడే నిర్ణయం తీసుకోవడం ఆనందదాయకమని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పార్టీలకతీతంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమం కుంకు శ్రీనివాస్ నాగభూషణం, యారవ సురేష్, చిట్టిబాబు, రవి, అరబండ కిరణ్, సుంకరి ప్రదీప్తి, నారాయణ, నా గండ్ల వెంకటేశ్వరరావు, తిరుపతమ్మ, సుబ్బారావు, పూర్ణ, శ్రీకాంత్, కుంకు మోహన్ రావు, రావులపల్లి రోశయ్య, శేఖర్ మాలాద్రి, నాగవేణి, భారతి, తదితరులు ఉన్నారు.

# అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా

## - కేసు నమోదు చేసిన పోలీసులు

చిట్యాల, మార్చి 16(తీన్మార్ న్యూస్): అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తూ పట్టుబడిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్లితే శనివారం ఉదయం

10 గంటల సమయంలో సిబ్బందితో కలిసి చిట్యాల మండలంలోని గ్రామాలల్లో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా, చిట్యాల పట్టణంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి తన వాహనంలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్నట్లు పోలీసులకి అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా చిట్యాల క్రాస్ రోడ్ లో సుమారు 10:30 నిమిషాల సమయంలో టిఎస్ 30 టి 7854 నంబర్ గల ఒక వాహనలో పీడీఎస్ బియ్యం లోడ్ వస్తుండగా అట్టి వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వాహనంలో తెల్లటి బస్తాలు ఉండగా వెంటనే మాకు అనుమానం వచ్చి వాహన డ్రైవర్ను ప్రశ్నించగా తాను బీబీనగర్ మండలం, చందు నాయక్ తండా హెచ్వో జంపెల్లికి చెందిన దేవసోత్రెడ్డి దేవజ అని, తడబడుతూ సమాధానం చెప్పుతుండగా, అతన్ని గట్టిగా ప్రశ్నిచగా ఇట్టి బస్తాలల్లో పీడీఎస్ బియ్యం అని, ఇట్టి బియ్యాన్ని గ్రామాల్లోని రేషన్కార్డుదారుల నుంచి కిలోకు రూ.08/- చొప్పున మరియు బహిరంగ మార్కెట్లో కిలోకు రూ.12/- చొప్పున విక్రయించి ప్రభుత్వాన్ని మోసం చేస్తూ అక్రమ లాభాలను పొందుతున్నానని అతను ఒప్పుకున్నట్లు, 13 క్వింటాళ్ల బియ్యాన్ని, అట్టి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# అకస్మాత్తుగా స్పృహ కోల్పోయిన వ్యక్తి

## - ఆసుపత్రి తరలింపు...

## - చికిత్స పొందుతూ మృతి



చిట్యాల, మార్చి 16(తీన్మార్ న్యూస్): అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి, ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా ఓ వ్యక్తి మృతి చెందారు. వివరాల్లోకి వెళ్లితే దూదిగామ గోపాల్ నర్సింహ, వయస్సు: 51 సంవత్సరాలు, కులం: రజక, వృత్తి: వ్యాపారం, చిట్యాల మండలం, వట్టిమర్తి గ్రామం చిట్యాల పోలీస్ స్టేషన్కు వచ్చి ఇచ్చిన పిర్యాదు ప్రకారం చిట్యాల గ్రామం, మండల శివార్లలో ఒరిస్సా ఫ్యామిలీ దాబా లో గురువారం నాడు దాదాపు మధ్యాహ్నం 12 గంటల సమయంలో, 40-45 సంవత్సరాల వయస్సు గల ఒక మగ వ్యక్తి ఒరిస్సా ఫ్యామిలీ దాబా వద్దకు భోజనం చేయడానికి వచ్చారు. భోజనం సమయంలో, పైన పేర్కొన్న వ్యక్తి అకస్మాత్తుగా మూర్ఛ వ్యాధికి గురై తన కుర్చీలోంచి నేలపై పడిపోయాడు.

ఇది చూసిన ఫిర్యాదు దారుడు 108 అంబులెన్స్కు కాల్ చేసి, అందులో పేర్కొన్న వ్యక్తిని తన దాబా కార్మికుడు అశోక్ సహాయంతో నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో, శుక్రవారం రాత్రి సమయంలో చికిత్స జరుగుతుండగా ఆ ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేయనైనది.

# ఎల్లంపల్లిలో సైడ్ డ్రైయిన్ పనులు ప్రారంభం



టేక్మాల్, మార్చి 16(తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం, ఎల్లంపల్లి గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 5 లక్షలు మంత్రి దామోదర్ రాజనర్సింహ మంజూరు చేశారు. ఈ నిధులతో ఎల్లంపల్లి ఎల్లమ్మ గుడి నుండి చెరువు కాలువ వరకు సైడ్ డ్రెన్ పనులను శనివారం ప్రారంభించారు. యువజన సంఘం అధ్యక్షుడు సంగమేశ్వర్ మాట్లాడుతూ ఇక్కడ సైడ్ డ్రెన్ నిర్మాణం లేకపోవడం వల్ల గ్రామంలోని బజారు మోరి నుండి వచ్చే మురికి నీరు పంట పొలాల్లోకి వెళ్లేదని చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని గత ప్రభుత్వనికి ఎన్నోసార్లు చెప్పిన పట్టించుకోలేదని ఈ ప్రభుత్వం అడిగిన వెంటనే మంజూరు చేయడం వల్ల ఎంతో మేలు కలిగిందని తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు శివశంకర్, సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్, సాయిబాబా, కిష్టయ్య, శ్రీను, యాదయ్య, రమేష్ గౌడ, సంద్రు శంకర్, వెంకట్, లక్ష్మణ్, సుభాష్, కొండి యాదగిరి, సాయిలు, సంగమేశ్వర్, శివ, రమేష్, ఆగమయ్య, నవీన్, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ప్రతి జిల్లాలో ఫిర్యాదుల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు



ములుగు, మార్చి 16 (తీన్మార్ న్యూస్): భారత ఎన్నికల సంఘం సాధారణ పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని, దీనిని పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి పార్లమెంటుకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్.పి. శభరిష్, ఐటిడిఎ పి. ఓ. చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, మహేందర్ జి లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల 2024కు షెడ్యూల్ విడుదల చేసిందని, దేశ వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు. దేశంలో 7 దశలలో పార్లమెంట్ సాధారణ ఎన్నికలు జరుగుతాయని, మన తెలంగాణలో పోలింగ్ నాలగవ దశలో మే 13 వ తారీఖు జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉంటుందని అన్నారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎన్నికల కోడ్) అమలులోకి వస్తుందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటోలను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే విధంగా వారి సమాచారాన్ని ముందస్తుగా సేకరించాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల జారీలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, మద్యం ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, జిల్లాలలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని, ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు ఎవరు ఎన్నికల దృష్ట్యా తీసుకోని వెళ్ళవద్దని అన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, సదరు జప్తు పై ఎక్కడ ఆపిల్ చేయాలో ఆ వివరాలు రశీదులో నమోదు చేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి వెంటనే అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా సామాజిక మాధ్యమాలలో ఎన్నికల యంత్రాంగంపై అపోహాలు సృష్టించేలా వచ్చే ఫేక్ న్యూస్ లను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేసి ఖండించాలని అన్నారు. ఎన్నికల యంత్రాంగంపై నమ్మకం కోల్పోయే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా మాట్లాడుతూ, జిల్లా కలెక్టరేట్లో ఎన్నికల నిర్వహణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో అవసరమైన మేర సిబ్బంది, వసతులు కల్పించాలని అన్నారు. అనుభవజ్ఞులైన అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ కే. సత్య పాల్ రెడ్డి, ఎలక్షన్ సెల్ డి టి లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు



ఆత్మకూర్, మార్చి 16(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, అమరచింత మండలం, నందిమల్ల గ్రామంలో స్థానిక శ్రీ శ్రీ ముని రంగస్వామి దేవస్థాన ఆవరణంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆర్.బి.ఐ వారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత మరియు బ్యాంకు లావాదేవులపై స్కీములపై మండల కోఆర్డినేటర్ మస్తానయ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కుర్రారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రాజాపేట, మార్చి 16(తీన్మార్ న్యూస్): మండలంలోని కుర్రారం గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. 5 లక్షల వ్యయం తో మంజూరైన సీ.సీ రోడ్డును గ్రామంలోని జూకంటి సత్తయ్య ఇంటి వద్ద నుండి 130 మీటర్ల వరకు వేయనున్నట్లు మండల పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జూకంటి మమతా బాలస్వామి, మాజీ ఉప సర్పంచ్ బూత్కూరు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ బాల్ద చంద్రయ్య, వార్డు సభ్యులు రావి కొండల్ రెడ్డి, సునీల్, ఎర్రగుంట యాదగిరి, ఉట్కూరు సోములు, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు మేడి శ్రీనివాస్, జూకంటి ఐలయ్య, రాగుల నవీన్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ పక్వాడా



పెబ్బేరు, మార్చి 16(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీలోని 8వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ శనివారం నిర్వహించారు. మార్చి 9 నుంచి 23 వరకు ఈ వేడుకలు ఉంటాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ దేవి తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ పోషక ఆహారం తీసుకుని మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని అన్నారు. అందులో బాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామచందర్, అంగన్వాడి కార్యకర్తలు ఉమామహేశ్వరి, వెంకటేశ్వరమ్మ, ప్రేమలత, స్వర్ణలత, రాధ మరియు ఆశా కార్యకర్తలు ఇందిరమ్మ, సరళ, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# 'రీటా నేర్పిన పాఠం' పుస్తకం స్ఫూర్తిదాయకం



## – ఐద్వా జాతీయ నాయకురాలు పుణ్యవతి

హైదరాబాద్: 'రీటా నేర్పిన పాఠం' పుస్తకం ఎంతో స్ఫూర్తిదాయమైందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ నాయకురాలు ఎస్ పుణ్యవతి అన్నారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు సుధా సుందరరామన్ అవిష్కరించారు. అనంతరం పుణ్యవతి మాట్లాడుతూ బందా కరత్ తన యవ్వన ప్రాయనంలోనే దేశంలోని వివిధ సమస్యలపై స్పందించారని చెప్పారు. ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ఆ పుస్తకంలో ప్రతి అంశం మహిళా ఉద్యమాలకు ప్రేరణగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, అధ్యక్షురాలు అర్, అరుణజ్యోతి, ఉపాధ్యక్షురాలు టి. జ్యోతి, కె.ఎన్. ఆశాలత, రత్నమాల, సరళ, డి. ఇందిర, ఎమ్, భారతి, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న చరవాణిని బాధితునికి అందజేసిన రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి



రాజాపేట, మార్చి 16(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రంలో ఆరు నెలల క్రితం కూరగాయల సంతలో బొమ్మలరామారం మండలానికి చెందిన దిరావత్ నరసింహ యొక్క (వన్ ప్లస్) చరవాణి చోరీకి గురికాగా బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకున్నాడు. కేసు నమోదు చేసిన రాజాపేట పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా చరవాణిని రికవరీ చేసి ఎస్సై సుధాకర్ రెడ్డి బాధితుడికి అందజేశారు. ఈ విషయంపై బాధితుడు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశాడు.

# మోదీ సభకు బయలుదేరిన పెబ్బేరు బిజేపి నాయకులు



పెబ్బేరు, మార్చి 16(తీన్మార్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తెలంగాణలో పర్యటనలో భాగంగా రెండో రోజు నాగర్ కర్నూల్ లో నిర్వహించే విజయ సంకల్పయాత్రలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండలం బీజేపీ నాయకులు భగవంతు యాదవ్, దేవేందర్ నాయుడు, నరసింహ్మానాయుడు, ప్రకాష్ శెట్టి, గోవిందు నాయుడు, కుబేర్ లక్ష్మీనారాయణ, పలువురు బిజేపి నాయకులు వాహనాల్లో బయలుదేరారు.

# టోలిచౌకిలోని ఆయిల్ స్టోర్స్‌లో అగ్నిప్రమాదం

హైదరాబాద్: నగరంలోని టోలిచౌకిలో ఆయిల్ స్టోర్స్‌లో శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. బంకు పెట్రోల్ బంకులకు సంబంధించిన స్టోరేజ్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్ని ప్రమాదం జరిగిన సమీపంలోనే పెట్రోల్ బంక్ ఉండటంతో స్థానికులు భయాందోళనకు గురిచేసింది. మంటలను అదుపు చేయడం లో జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ బృందం, పోలీసులు అగ్నిమాపక శాఖలు సంయుక్త సహకారంతో ప్రాణనష్టం జరగకుండా కాపాడగలిగారు. ఈ ఘటనతో అయోమయానికి గురైన చుట్టుపక్కల ఇళ్లలోని ప్రజలను తాత్కాలికంగా ఖాళీ చేయాలని కోరారు.

# మల్హర్ రావు ఎంపీడీఓకు షోకాజ్ నోటీస్

## – జెడ్పీసీఈఓను ఆదేశించిన కలెక్టర్

మల్హర్ రావు: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మండల ఎంపీడీఓ శ్యాం సుందర్ కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా జెడ్పీసీఈఓ విజయలక్ష్మి ని అదేశించినట్లుగా తెలిసింది. అయితే తాగునీటిపై నివేదికలు అందజేయడంలో జాప్యం వహించినందుకు గాను షోకాజ్ నోటీస్ జారీ చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

# వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వధించిన జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి



తాడ్వాయి, మార్చి 16 (తీన్మార్ న్యూస్): తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామనికి చెందిన సోలం సంపత్– శైలజ వివాహానికి హాజరై నూతన వధూవరులను ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీడం బాబురావు, గొంది శ్రీధర్, మహిళా నాయకులు సోమా నాగమ్మ, ఆలం శోభరాణి, సీనియర్ నాయకులు ఎనగందుల బాపిరెడ్డి, పత్తి గోపాల్ రెడ్డి, ఎండీ రఫిక్, సోలం వెంకటేశ్వర్లు, కొమరం చంద్రయ్య, చిర్ర సంజీవరెడ్డి, ఆలం అర్జున్, యూత్ మండల అధ్యక్షులు కోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరై, నూతన వధూవరులకు ఆశీర్వదించిన



## – ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 16(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం, బోగారం గ్రామానికి చెందిన రాపోలు సాంబయ్య కుమారుడు రాపోలు అరవింద్ వివాహం వలిగొండ మండలం, సుంకిశాల గ్రామంలో జరిగిన వివాహ వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూనూరు జశ్వంత్, కూనూరు బక్కులు, వనం సిద్దేశ్వర్, కడారి దేవుడు, రాపోల్ నాగరాజు, జల్లా వరుణ్, అంతటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# వయస్సుతో నిమిత్తం లేకుండా మూత్రపిండాల వ్యాధుల వ్యాప్తి

హైదరాబాద్: వయస్సుతో నిమిత్తం లేకుండా అన్ని వయస్సుల వారిలో మూత్రపిండాల వ్యాధులు వ్యాపిస్తున్నాయని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప హెచ్చరించారు. ప్రపంచ మూత్రపిండాల దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్ నిమ్స్‌లో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శరీరం చక్కెర స్థాయిని, రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవడం, వాటికి సంబంధించిన మాత్రలను క్రమం తప్పకుండా వాడటం, ఆస్ప్రిన్, బ్రూఫిన్ వంటి నొప్పి నివారణ మందులను విచ్చలవిడిగా వాడకపోవడం, పొగ, మద్యపానానికి దూరంగా ఉండటం, నీరు సమృద్ధిగా తాగడం ద్వారా ఈ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. రోగులకు సేవలందించేందుకు రాష్ట్రంలో వందలాది సంఖ్యలో దయాలసిస్ కేంద్రాలు పని చేస్తున్నాయనీ, అయితే ఆ కేంద్రాల సంఖ్య పెంచడం కన్నా కిడ్నీ రోగుల సంఖ్య పెరగకుండా చూడటంలోనే నిజమైన ఆనందం ఉందని తెలిపారు. నెఫ్రాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది మార్చి నెల రెండో గురువారాన్ని ప్రపంచ కిడ్నీ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్య నారాయణ,

నెఫ్రాలజీ ప్రొఫెసర్ గంగాధర్, భూషణ్ రాజు ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహనా ర్యాలీలో వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్, పారామెడికల్, ఫిజియోథెరపీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కురుమన్న హామీ నెరవేరుస్తా....



## – మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూరు, మార్చి 16(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మున్సిపాలిటీలో ఒకటో వార్డ్ ఖానాపూర్ గ్రామంలో ఎస్సీ కురుమన్న కి తనకున్న ఇబ్బంది ఎలక్ట్రానిక్ త్రీ వీలర్ స్కూటీ కావాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నేను నీకున్న అని కురుమన్న నీ కోరికను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. కురుమన్న కి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని వినికిడి మిషన్ల విక్రయంను ఆపాలి

హైదరాబాద్: ఆర్‌సీఐ నిబంధనలను పాటించని ప్రత్యేక పాఠశాలల, ఆటిజం, హియరింగ్, స్పీచ్ థెరపి క్లినిక్‌ల్కట చర్య తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య, కోశాధికారి ఆర్ వెంకటేశ్, రాష్ట్ర నాయకురాలు శశికళ గురువారం హైదరాబాద్‌లోని వికలాంగుల శాఖ కమిషనర్ బి శైలజకు వినతిపత్రాన్ని అందజేశారు. నాణ్యత లేని వినికిడి మిషన్లను విక్రహిస్తూ ప్రజలను మోసం చేస్తున్న క్లినిక్‌లపై చీటింగ్ కేసులు నమోదు చేయాలని కోరారు. వికలాంగుల పునరావాస కేంద్రాలపై పర్యవేక్షణ పెంచాలని పేర్కొన్నారు. అర్హత లేని సిబ్బందితో వాటిని నిర్వహించటం చట్ట రిత్య నేరమనే విషయం తెలిసినప్పటికీ ఖాతరు చేయటం లేదని వాపోయారు. వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలో కొన్ని క్లీనిక్‌లు ఫ్రాంచైజ్ల పేరుతో వ్యాపారం చేస్తున్నాయని తెలిపారు. ఒక్కో థెరపికి నెలకు రూ.30వేల నుంచి రూ. 50వేల వరకు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హత కలిగిన తెరఫిస్టులు లేకున్నా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని చెప్పారు. దీంతో ఫీజులు కట్టలేని వారు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని తెలిపారు. ఫీజులను నియంత్రిస్తూ ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పునరావాస కేంద్రాల పేరుతో వ్యాపారం చేస్తున్నారనీ, వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. వికలాంగులు ఎదుర్కొంటున్న పలు అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకుపోయినట్టు వారు తెలిపారు.



## ఆయనతో పోటీపడి నటించానంటున్న పవర్‌స్టార్ హీరోయిన్

అందంగా ఉండేవాళ్లకు అభినయకౌశలం ఉండాలని లేదు. కానీ.. ప్రియాంకకు రెండూ మెండుగా ఉన్నాయి. అందుకే సదరన్ సినిమాలో దూసుకుపోతున్నది ప్రియాంక. తమిళంలో అయితే చేతినిండా సినిమాలే. తెలుగులో పవన్‌కల్యాణ్ 'ఓజీ'లో ప్రియాంకే కథానాయిక. ప్రస్తుతం తాను తమిళంలో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కెప్టెన్ మిల్లర్'. ఈ సినిమాలో తొలిసారి డీ గ్లామరైజ్డ్ కేరక్టర్ చేస్తున్నది ప్రియా ంక. ఈ పాత్ర గురించి ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ఇది పెక్యులర్ సబ్జెక్ట్. ఈ కథలో ఉన్న ప్రతి పాత్రా వైవిధ్యమైనదే. అన్ని పాత్రలూ ఛాలెంజింగ్ రోల్సే. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ ఎంతో రీసెర్చ్ చేసి తయారు చేసుకున్న కథ ఇది. మూడేళ్ల క్రితమే ఈ కథ రెడీ చేశారాయన. ఓ విధంగా ఆ కథే పాత్రధారులను ఎంపిక చేసుకుంది అనాలి. అందరూ సరిగ్గా సెట్ అయిపోయారు. ముఖ్యంగా ధనుష్‌సార్. ఇందులో ఆయన నట విశ్వరూపాన్ని చూస్తారు. ఆయనతో పోటీపడి నటించే పాత్ర నాది. నా కెరీర్‌లో నిలిచిపోయే పాత్ర అని చెప్పొచ్చు.' అని ఉద్వేగంగా చెప్పుకొచ్చింది ప్రియాంక అరుళ్‌మోహన్.

# ఆ ఇద్దరి స్టార్ హీరోలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన మణిశర్మ..

టాలీవుడ్ స్టార్ హీరోలు అయిన సూపర్ స్టార్ మహేష్ బాబు మరియు పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌లకు మంచి మ్యూజికల్ హిట్స్ ఇచ్చిన మ్యూజిక్ డైరెక్టర్ మణిశర్మ.. తాజాగా వాళ్లపై ఆసక్తికర కామెంట్స్ చేశారు. మహేష్, పవన్ కల్యాణ్ లాంటి స్టార్ హీరోలు అందరు మ్యూజిక్ డైరెక్టర్లకు అవకాశం ఇవ్వాలని మణిశర్మ అన్నారు. ఈ మధ్యే ఓ ఇంటర్వ్యూలో మణిశర్మ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. మణిశర్మ మహేష్ బాబుకు ఒక్కడు, మురారి, పోకిరి మరియు ఖలేజా వంటి సూపర్ హిట్ ఆల్బమ్స్ ను అందించారు .అలాగే పవన్ కల్యాణ్ కు ఖుషీ మరియు గుడుంబా శంకర్ లాంటి మ్యూజికల్ హిట్స్ ను అందించారు. కానీ ఈ ఇద్దరూ ఈ మధ్య కాలంలో మణిశర్మతో సినిమాలు చేయడం లేదు. దీనికి కారణం ఏమని ఆయనను అడిగగా మహేష్ బాబుతో తన చివరి సినిమా వరకూ పూర్తి నిబద్ధతతో పని చేశానని, అయితే తర్వాత ఏం జరిగిందో, ఎవరు తనపై ఏం ఎక్కించారో తెలియదని మణిశర్మ అన్నారు. భవిష్యత్తులో మహేష్‌తో ఏవైనా సినిమాలు చేస్తారా అని అడగ్గా.. అతడు కనీసం రెండు పెగ్గులు తాగడానికి కూడా తనను పిలవడం లేదని చెప్పారు. ఇక పవన్ కల్యాణ్ గురించి స్పందిస్తూ ఆయనతో మంచి బాండింగ్ ఉండేదని గుర్తు చేసుకున్నారు.. పవన్ కెరీర్లో సూపర్ డూపర్ మ్యూజికల్ హిట్స్ అయిన ఖుషీ మరియు గుడుంబా శంకర్ మ్యూజిక్ ఎలా చేసారో కూడా చెప్పారు. ఖుషీలో కేవలం చెలియ చెలియ పాటను తాను పవన్ తో కలిసి కూర్చొని మ్యూజిక్ కంపోజ్ చేశానని అలాగే గుడుంబా శంకర్ లో మాత్రం అన్ని పాటలను ఇద్దరం కలిసి చేసినట్లు గా తెలిపారు మహేష్, పవన్ కల్యాణ్ లాంటి స్టార్ హీరోలు అందరికీ అవకాశం ఇవ్వాలని కోరారు.. దేవీ శ్రీకి ఒకటి, తమన్ కు ఒకటిఅలాగే తనకు ఒకటి.. ఇలా ఇస్తే ప్రేక్షకులకు ఓ డిఫరెంట్ మ్యూజిక్ అందుతుందని మణిశర్మ అభిప్రాయపడ్డారు


## ఇకపై యంగ్ టైగర్ కాదు

# మ్యాన్ ఆఫ్ మాసెస్..!



ఇండియన్ సినిమా దగ్గర ప్రతి ఇండస్ట్రీలో సూపర్ స్టార్స్ ఉన్నారు, మెగాస్టార్స్ ఉన్నారు%ూ% కానీ యంగ్ టైగర్ బిరుదున్న ఏకైక హీరో మాత్రం ఎన్టీఆర్ మాత్రమే. కోరమీసంతో టీనేజ్‌లోనే బాక్సాఫీస్ దగ్గర మాస్ ర్యాంపేజ్ చూపించిన ఎన్టీఆర్‌ను యమదొంగ నుంచి యంగ్ టైగర్‌గా మార్చేసింది టాలీవుడ్. అప్పటి నుంచి ప్రతి సినిమాలో యంగ్ టైగర్‌గానే ఎన్టీఆర్ ఎంట్రీ ఉంటుంది కానీ ఎన్టీఆర్‌కున్న మాస్ ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. అందుకే%ూ% మ్యాన్ ఆఫ్ మాసెస్ అనే బిరుదు కూడా ఎన్టీఆర్‌కే ఉంది. ఇక ఇప్పుడు దేవర సినిమాతో మ్యాన్ ఆఫ్ మాసెస్‌గానే కంటిన్యూ కానున్నాడు ఎన్టీఆర్. కొరటాల శివ, ఎన్టీఆర్ కాంబినేషన్లో వస్తున్న మోస్ట్ అవైటేడ్ ప్రాజెక్ట్ దేవర గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మొత్తం ఐదు భాషల్లో రిలీజ్ అయిన దేవర గ్లింప్స్‌కి అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. కొరటాల మార్క్‌తో పక్కా మాస్ మూవీగా వస్తున్న దేవర గ్లింప్స్ అంచనాలను ఆకాశాన్ని తాకేలా చేసింది. అయితే ఈ గ్లింప్స్‌లో నోటీస్ చేయాల్సింది ఒకటి ఉంది. ఈ సినిమాతో ఎన్టీఆర్ తన స్టార్ ట్యాగ్‌ని మ్యాన్ ఆఫ్ మాసెస్‌గా మార్చుకున్నాడు. యంగ్ టైగర్ ఎన్టీఆర్‌కు బదులుగా గ్లింప్స్‌లో 'మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్' అనే ట్యాగ్ ఇచ్చారు. దీంతో దేవర నుంచి యంగ్ టైగర్ ఎన్టీఆర్‌గా కాదు%ూ% మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌గా పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేయనున్నాడు తారక్. ఇకపోతే రెండు భాగాలుగా రానున్న దేవర పార్ట్ 1 ఏప్రిల్ 5న భారీ ఎత్తున రిలీజ్ కానుంది. ఈ సినిమాతో కొరటాల శివ సాలిడ్ బౌన్స్ బ్యాక్ అవనున్నాడని.. దేవర గ్లింప్స్‌తో చెప్పేశాడు. మరి దేవర ఎలా ఉంటుందో చూడాలి.

## పాట వైరల్ కావడం మన చేతిలో ఉండదు



ఆస్కార్ పురస్కారాన్ని గెలుచుకొని తెలుగు పాటను విశ్వ వేదికపై సగర్వంగా నిలబెట్టారు ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి. ప్రస్తుతం ఆయన నాగార్జున 'నా సామిరంగ' చిత్రానికి సంగీతాన్నందించారు. విజయ్ బిన్ని దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా సుస్వరాల బాణీ ..ఎం.ఎం.కీరవాణి సోమవారం పాత్రికేయులతో పంచుకున్న విశేషాలు.. కెరీర్ ఆరంభం నుంచే నేను సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్నా. ఆస్కార్ విజేతగా నా మ్యూజిక్ ప్రభావం 'నా సామిరంగ' సక్సెస్‌పై ఉంటుందా అని అడుగుతున్నారు. నా దృష్టిలో ఆస్కార్ పురస్కారం సినిమా సక్సెస్‌ను నిర్ధేశించలేదు. సినిమా సక్సెస్ కావాలంటే..డైరెక్టర్ బాగా తీయాలి, నేను కూడా మ్యూజిక్‌పరంగా బాగా వర్క్ చేయాలి..మేము చేసిన పని జనాలకు కనెక్ట్ కావాలి. అప్పుడే విజయం సాధ్యమవుతుంది. ఇక నాగార్జునతో పనిచేయడం నాకు అలవాటైన విద్య. మా కాంబినేషన్‌లో అన్నీ సక్సెస్‌లే ఉన్నాయి. 'నా సామిరంగ' కూడా అదే తరహాలో విజయం సాధిస్తుందని నమ్మకంగా ఉన్నా. నాగార్జునతో ప్రెసిడెంట్‌గారి పెళ్లాం, అల్లరి అల్లుడు మొదలుకొని అన్నమయ్య, శ్రీరామదాసు వంటి భక్తిరస చిత్రాలను చేశాను. 'ప్రెసిడెంట్‌గారి పెళ్లాం' గ్రామీణ నేపథ్య కథ. 'నా సామిరంగ' కూడా అలాంటి సినిమానే. ఈ రెండు చిత్రాల్లో చక్కటి వినోదం ఉంటుంది. అందుకే ఆ సినిమా స్థాయిలోనే 'నా సామిరంగ' విజయం తథ్యమని నమ్ముతున్నా.'నా సామిరంగ' టైటిల్ నాగార్జునకు చక్కగా కుదిరింది. తెలుగు సంప్రదాయం, సంస్కృతి, మనవైన ఆచారాలు, సంక్రాంతి పండగ కళ ఉట్టిపడేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సంగీతం కూడా చాలా కొత్త ఫీల్‌తో ఉంటుంది. దర్శకుడు విజయ్ బిన్ని కొత్తవాడైనా సినిమా మేకింగ్‌తో పాటు మ్యూజిక్ విషయంలో మంచి అవగాహన ఉంది. తను కొరియోగ్రాఫర్ అయినప్పటికీ డ్యాన్స్ కోణంలో ఆలోచించకుండా మెలోడీ ప్రధానంగా మూడు పాటలను చేయించాడు. ఎంతో అనుభవజ్ఞుడిలా చక్కటి పరిపక్వతతో సినిమాను తెరకెక్కించాడు. ఇప్పుడు ఓ పాట ఎంతలా వైరల్ అయితే అదే విజయానికి కొలమానం అనే భావన ఉంది.

## గొంతులో కఫం పేరుకుపోయి ఇబ్బంది పెడుతోందా?

# వేడి నీళ్లలో ఇది మరిగించి తాగారంటే



సీజన్ మారినప్పుడల్లా జలుబు, దగ్గు వంటి ఆరోగ్య సమస్యలు వెంటాడుతాయి. గొంతులో కఫం పేరుకుపోయి, శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బంది తలెత్తుతుంది. ముఖ్యంగా శీతాకాలంలో జలుబు, దగ్గు సర్వసాధారణం. జలుబు తేలికగా తగ్గకపోతే కొంతమంది యాంటీబయాటిక్స్ సహాయం తీసుకుంటుంటారు. అయితే యాంటీ బయాటిక్స్ తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు నుంచి బయటపడేందుకు చాలా సమయం పడుతుంది. ఈ పరిస్థితిలో ఇంటి నుంచి ఉపాయాలు ఉపయోగపడతాయి. దగ్గు, గొంతునొప్పి, ఛాతీలో కఫం పేరుకుపోవడం వంటి సమస్యలు తీవ్రంగా వేదిస్తాయి. ఈ సమస్యలకు చికిత్స చేయడానికి ఇంటి నివారణల సహాయం తీసుకోవచ్చు. ఇది శ్లేష్మం ఏర్పడటాన్ని కూడా నిరోధిస్తుంది. జలుబు, దగ్గు నుంచి బయటపడేందుకు నిపుణులు కొన్ని చిట్కాలు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం.. రోజుకు రెండుసార్లు ములేటి టీ తాగడం వల్ల జలుబు, దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చు. 1/2 అంగుళాల ముల్లేతి రూట్, తురిమిన అల్లం వేడి నీటిలో వేసి బాగా మరిగించాలి. దీనితో రుచి కోసం కొంచెం తేనెను కలుపుకుని తాగితే హాయిగా ఉంటుంది. జలుబు, దగ్గుకు రోజుకు 3 సార్లు తేనె, నిమ్మకాయ టీ తాగితే మంచి ప్రయోజనాలను పొందవచ్చు. వేడి నీటిలో 2 చెంచాల తేనె, నిమ్మరసం కలుపుకుని తాగాలి. తేనెలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. నిమ్మకాయలో విటమిన్ సి ఉంటుంది.

ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. ఇవి గొంతు నొప్పి, మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో చిటికెడు పసుపు, మిరియాల పొడి, తేనె కలిపి తాగాలి. జలుబు, దగ్గుకు అల్లం ప్రభావవంతంగా పనిచేస్తుంది. దగ్గు వచ్చినప్పుడు అల్లం ముక్కను నోటిలో పెట్టుకున్న ఫలితం ఉంటుంది. ఇది గొంతు నొప్పి నుంచి చక్కని ఉపశమనం కలిగిస్తుంది. వేడినీరు లేదా టీతో అల్లం మరిగించి, దానిలో తులసి ఆకులు, మిరియాల పొడి వేసుకోవాలి. ఈ టీలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది గొంతు సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇది ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని కూడా క్లియర్ చేస్తుంది. ఈ టీలో నిమ్మరసం, తేనె కలిపి తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయి.

## ఆకాశాన్ని అంటిన విమాన ఛార్జీలు..


# అయోధ్యకు వెళ్లేకంటే సింగపూర్ వెళ్లడం నయం

అయోధ్యలో రామ మందిర ప్రారంభానికి ముందు అనేక మార్పులు కనిపిస్తున్నాయి. రామ మందిర నిర్మాణంతో అయోధ్య పునర్వైభవం సంతరించుకుంది. అయోధ్య ఒక ప్రధాన పుణ్యక్షేత్రంగా, పర్యాటక కేంద్రంగా స్థాపించబడుతోంది. ఇదిలా ఉంటే, అయోధ్యకు వెళ్లే విమానాల ఛార్జీలు అనేక అంతర్జాతీయ మార్గాల కంటే ఎక్కువగా ఉన్నాయి. జనవరి 22న రామ మందిర ప్రారంభోత్సవానికి ముందే పర్యాటకులు నగరానికి తరలి రావడం ప్రారంభించారు. ఇది విమాన ఛార్జీలపై ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం ముంబై నుండి అయోధ్యకు జనవరి 19 టిక్కెట్‌ను తనిఖీ చేస్తున్నప్పుడు.. ఇండిగో ఒక విమానానికి ధర రూ. 20,700 చూపుతోంది. అదేవిధంగా జనవరి 20వ తేదీ విమానానికి కూడా దాదాపు రూ. 20 వేలు ధర పలుకుతున్నట్లు తెలుస్తోంది. ఇది అనేక అంతర్జాతీయ రూట్లలో ఛార్జీల కంటే ఎక్కువ. ఉదాహరణకు, జనవరి 19న ముంబై నుండి సింగపూర్‌కు వెళ్లే విమానాన్ని తనిఖీ చేసినప్పుడు ఎయిర్ ఇండియా నేరుగా విమానానికి రూ. 10,987గా చూపబడింది. అదేవిధంగా జనవరి 19న ముంబై నుంచి నేరుగా బ్యాంకాక్‌కు వెళ్లేందుకు రూ. 13,800గా నిర్ణయించారు. అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవానికి ముందు,



కొత్త విమానాశ్రయం పూర్తయింది. ఈ విమానాశ్రయానికి మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం అని పేరు పెట్టారు. ఇటీవలే ఈ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ప్రస్తుతం, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో అనే రెండు విమానయాన సంస్థలు మాత్రమే అయోధ్యకు విమానాలను నడుపుతున్నట్లు ప్రకటించాయి.

# బెల్లం, ముడి పసుపుతో ఆరోగ్య ప్రయోజనాలు



న్యూఢిల్లీ : రోజూ ఉదయాన్ని మనం ఎలా ఆరంభిస్తాం..ఆహారంగా ఏం తీసుకుంటామనే దానిపై ఆ రోజు మనం ఎంత ఉత్సాహంగా, హుషారుగా ఉంటామనేది ఆధారపడిఉంటుంది. అందుకే ప్రతిరోజూ ఉదయాన్నే ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. కొందరు కాఫీ కప్పు, ఛాయ్‌తో రోజును ప్రారంభిస్తుండగా మరికొందరు డీటాక్స్ డ్రింక్‌తో తమ రోజును ప్రారంభిస్తారు. ఇలాంటి ఆరోగ్యకర ప్రత్యామ్నాయం ఉదయాన్నేబెల్లంతో పసుపును తీసుకోవాలని సూచిస్తున్నారు. వీటిలో ఉండటంతో పాటు ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయని జాన్ హాప్కిన్స్ అధికారిక వెబ్‌సైట్ ఆర్టికల్ పేర్కొంది. ఇక రోజూ ఉదయాన్నే బెల్లం తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ, జీవక్రియలు మెరుగై మొత్తం శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది. వీటిలో ఉండటంతో పాటు ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయని జాన్ హాప్కిన్స్ అధికారిక వెబ్‌సైట్ ఆర్టికల్ పేర్కొంది. ఇక రోజూ ఉదయాన్నే బెల్లం తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ, జీవక్రియలు మెరుగై మొత్తం శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది. రోజూ పసుపు కొమ్ములురోజూ పసుపు కొమ్ములువింటర్‌లో ముఖ్యంగా ఈ డైట్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు రూపాలి దత్తా చెబుతున్నారు. పసుపు కొమ్ములు, బెల్లం వింటర్ స్పెషల్ ఫుడ్స్ అని ఇవి లోపలి నుంచి శరీరానికి మేలు చేస్తాయని తెలిపారు. సువాసనతో పాటు కొద్దిగా చేదుగా ఉండే పసుపు కొమ్ములను సంప్రదాయ వైద్య ఔషధాల్లో వినియోగిస్తారు. ఫ్రీ రాడికల్స్‌ను న్యూట్రలైజ్ చేసే పైటోన్యూట్రియంట్స్ వీటిలో ఉండటంతో పాటు ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయని జాన్ హాప్కిన్స్ అధికారిక వెబ్‌సైట్ ఆర్టికల్ పేర్కొంది. ఇక రోజూ ఉదయాన్నే బెల్లం తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ, జీవక్రియలు మెరుగై మొత్తం శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది. రోజూ పసుపు కొమ్ములు, బెల్లం కలిపితీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడటంతో పాటు శ్వాసకోశ సమస్యలు నివారించవచ్చు. రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు అవసరమైన శక్తిని అందిస్తుంది. ఇక రోజుకు ఒక టీస్పూన్ బెల్లంతో కలిపి ఐదు నుంచి పదిగ్రాముల రా టర్మరిక్‌ను తీసుకోవచ్చని న్యూట్రిషనిస్ట్ రూపాలి దత్తా సూచిస్తున్నారు.

# వెలవెలబోతున్న రూపాయి



ముంబై,:ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి నేలచూపులు చూస్తున్నది. డాలర్‌తో పోల్చితే రూపీ మారకం విలువ అంతకంతకూ పడిపోతున్నది. ఈ వారం మొత్తంగా జరిగిన 4 సెషన్లలో రూపీ ఎక్సేంజ్ రేటు 24 పైసలు దిగజారడం గమనార్హం. నిజానికి దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. అయినప్పటికీ ఆ ప్రభావం ఫారెక్స్ మార్కెట్‌పై పడకపోవడానికి ఈ రకమైన గ్లోబల్ అనిశ్చిత పరిస్థితులే కారణమని చెప్తున్నారు. మరోవైపు అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో ఒడిదొడుకులు కూడా దెబ్బతీస్తున్నట్టు అభిప్రాయపడుతున్నారు. ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయికి ప్రతికూల పరిస్థితులు ఇలాగే సాగితే దేశ ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందికరమేనన్న అభిప్రాయాలు గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. ఇప్పటికే దేశంలో ద్రవ్యోల్బణం విజృంభిస్తున్న విషయం తెలిసిందే. 9 పైసలు కోల్పోయి 83.27 వద్ద స్థిరపడింది. అంతకుముందు బుధవారం ట్రేడింగ్‌లో ఎక్కడిదక్కడే ఉన్న రూపాయి మారకం విలువ.. మంగళవారం 8 పైసలు, సోమవారం 7 పైసలు చొప్పున నష్టపోయింది. దీంతో క్షీణత స్థాయి 24 పైసలకు చేరింది.

ఎర్ర సముద్ర మార్గంలో సాగుతున్న అంతర్జాతీయ వర్తక, వాణిజ్య కార్యకలాపాలకు అంతరాయం కలుగడంతో మదుపర్ల సెంటిమెంట్ ఒక్కసారిగా బలహీనపడిందని ఫారెక్స్ మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలోనే దేశీయ మార్కెట్ నుంచి విదేశీ మదుపరులు పెట్టుబడులు ఉపసంహరించుకుంటుండటం.. రూపీ విలువను అంతకంతకూ పతనం దిశగా నడిపిస్తున్నదని వారు పేర్కొంటున్నారు. స్టాక్ ఎక్సేంజీల వివరాల ప్రకారం బుధవారం విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) భారతీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ. 1,322.08 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. నిజానికి దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. అయినప్పటికీ ఆ ప్రభావం ఫారెక్స్ మార్కెట్‌పై పడకపోవడానికి ఈ రకమైన గ్లోబల్ అనిశ్చిత పరిస్థితులే కారణమని చెప్తున్నారు. మరోవైపు అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో ఒడిదొడుకులు కూడా దెబ్బతీస్తున్నట్టు అభిప్రాయపడుతున్నారు. ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయికి ప్రతికూల పరిస్థితులు ఇలాగే సాగితే దేశ ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందికరమేనన్న అభిప్రాయాలు గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. ఇప్పటికే దేశంలో ద్రవ్యోల్బణం విజృంభిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూపాయి పతనం.. దేశీయ దిగుమతుల్ని మరింత భారం చేస్తుం ది. ముఖ్యంగా దేశీయ ఇంధన అవసరాల్లో 80 శాతం విదేశీ చమురు దిగుమతుల ద్వారానే తీరుతున్న సంగతి విదితమే. దీంతో రూపీ నష్టాలు.. పెట్రో ఉత్పత్తుల రేట్లను ఎగదోసేలా తయారవుతున్నాయి. ఇదే జరిగితే ద్రవ్యోల్బణం ఇంకా పెరిగి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను పెంచేస్తాయని, గృహ, వాహన తదితర రుణాలు ప్రియమై ఆయా రంగాల్లో వ్యాపారాలు పడిపోతాయని అంటున్నారు. కాబట్టి రూపా యి విలువపట్ల అటు కేంద్రం, ఇటు ఆర్బీఐ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**